నేటి దినపత్రిక
18వ వసంతంలోకి..
సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
ఆదివారం 22 సెప్టెంబరు 2024 పేజీలు 8

# పవన్ మాటే నాకు శాసనం



అధినేత వ్యక్తిత్వం, ఆశయాలు బాగా నచ్చాయి

26న అనుచరులతో పవన్‌కల్యాణ్ సమక్షంలో పార్టీ తీర్థం

క్యాడర్‌ను కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

మీడియాతో ప్రముఖ పారిశ్రామికవేత్త కంది రవిశంకర్

3 లో...

# బాలినేని స్వాగత ఫ్లెక్సీలపై రగడ



శుభాకాంక్షలు తెలుపుతూ నగరంలో ఫ్లెక్సీల ఏర్పాటు

దామచర్ల చిత్రం ఉండటంతో తెలుగు తమ్ముళ్ల ఆగ్రహం

జనసేనకి సంబంధం లేకుండా ఫ్లెక్సీలు తొలగింపు

తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ఒంగోలు జనసేన, టిడిపి క్యాడర్

కలసి పని చేయలేం, ఎన్నో ఇబ్బందులకు గురిచేశారు!

జనసేన పెద్దలు పునరాలోచించాలి: తెలుగు యువత

ఒంగోలు, మేజర్‌న్యూస్ : మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి జనసేన పార్టీలోకి రావడాన్ని ఒంగోలు జనసేన పార్టీ శ్రేణులతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కూడా జీర్ణించుకోలేకపోతున్నారు. మొన్నటి వరకు ఢీ అంటే ఢీ అనుకొని నేడు కలిసి పని చేయాలంటే కూటమిలో కుదరుదని ఇరు పార్టీల శ్రేణులు బహిరంగంగా చెబుతున్న మాట. ఈ క్రమంలో శనివారం ఒంగోలులో మెగా ఫ్యాన్స్ అనే పేరు మీద బాలినేని




అనుచరులు డుంబుతో పాటు పలువురు పేర్లతో చర్చి సెంటర్‌లో స్వాగత ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ ఫ్లెక్సీల్లో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి బొమ్మలు చిన్న ఫోటోలుగా ఉండటంతో తెలుగు తమ్ముళ్ళు ఆగ్రహించారు. ఇటు వైపు బాలినేని, అటు వైపు పవన్ కల్యాణ్, చిరంజీవి ఫోటోలు పెద్దవిగా ఉండటంతో టిడిపి శ్రేణులు మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ అనుమతి లేకుండా ఎమ్మెల్యే దామచర్ల ఫోటో ఎలా పెడతారని ఆగ్రహించి ఫ్లెక్సీలను తొలగించారు.

**బాలినేని వస్తే కలిసి పని చేయం**

మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి జనసేనలోకి వస్తే

మిగతా 3లో

# అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా సుపరిపాలన

ప్రజల పక్షాల నిలిచిన ప్రభుత్వంగా ప్రజల్లో ముద్ర

నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటా

అన్ని గ్రామాల్లో పర్యటించి ప్రజల వద్దకు వెళ్తా

'ఇది మంచి ప్రభుత్వం'లో మంత్రి గొట్టిపాటి రవికుమార్

యద్దనపూడి, మేజర్‌న్యూస్: ప్రజల పక్షాన నిలిచిన ప్రభుత్వంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజల్లో ముద్ర వేసుకుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. 'ఇది మంచి ప్రభుత్వం' సంక్షోభంలోనూ సంక్షేమం, అభివృద్ధికి రెక్కలు కార్యక్రమంలో భాగంగా యద్దనపూడి మండలం యనమదలలో శనివారం గ్రామసభ జరిగింది. గ్రామ సభలో ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించి తక్షణమే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు నిరంతరం అందుబాటులోనే ఉంటామన్నారు. అన్ని గ్రామాలలో పర్యటిస్తామని, ప్రజల వద్దకు వెళ్తామని స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమ కార్యక్రమాల అమలు చేసే ఫైలుపైనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలి సంతకం చేశారన్నారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు ముఖ్యంగా రైతుల సంక్షేమం, పంటల సాగుకు ప్రోత్సాహం

మిగతా 3లో










# యద్దనపూడి అభివృద్ధికి పూర్తి సహకారం

రూ.2.80 కోట్లతో యనమదలలో విద్యుత్తు ఉపకేంద్రం

బీసీ కాలనీలో అభివృద్ధి నిర్మాణాలకు భూమిపూజ

ప్రజా సంక్షేమం కూటమి ఆశయం: ఎమ్మెల్యే ఏలూరి

విద్యుత్తు సమస్యలన్నీ పరిష్కరిస్తా: మంత్రి గొట్టిపాటి రవికుమార్

యద్దనపూడి, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంతాలలో సైతం నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరం సరఫరా అయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. యద్దనపూడి మండలం యనమదల గ్రామంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి రవికుమార్, శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి కలిసి శనివారం భూమి పూజ నిర్వహించారు. అనంతరం అంగన్వాడి కేంద్రంలోని ఇరువురి చిన్నారులకు అన్నప్రాసన చేపట్టారు. యనమదల గ్రామంలో రూ.2.80 కోట్ల నిధులతో నిర్మించనున్న 33/11 విద్యుత్ ఉప కేంద్రం పనులకు మంత్రి భూమి పూజ నిర్వహించారు. యనమదల గ్రామం బీసీ కాలనీలో రూ.65 లక్షల ఉపాధి హామీ నిధులతో నిర్మించనున్న సిసి రోడ్లు, సైడుకాల్వల నిర్మాణాలకు భూమి పూజ చేశారు. విద్యుత్ సరఫరాలో ఎదురయ్యే సమస్యలన్నింటినీ పరిష్కరిస్తున్నామని మంత్రి

మిగతా 3లో

# టిటిడిని అపవిత్రం చేసింది మీరు కాదా జగన్‌రెడ్డి

ఒంగోలు, మేజర్‌న్యూస్: గత అయిదేళ్లలో టీటీడీని అపవిత్రం చేసింది మీరు కాదా జగన్ రెడ్డి అని, కోట్లాదిమంది భక్తులు అమృతంలా భావించే శ్రీవారి ప్రసాదాన్ని కల్తీ చేసి భక్తుల మనోభావాలు దెబ్బతీశారని మంత్రులు డాక్టర్ స్వామి, గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, దామచర్ల జనార్ధన్, బి.ఎన్.విజయకుమార్, డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, ఎం.ఎం.కొండయ్య, కందుల నారాయణరెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పాపం ఊరికేపోదని, లడ్డుకు వాడే నెయ్యిలో జంతువుల కొవ్వు ఉన్నట్లు ఎన్‌డిడిబి కాఫ్ నివేదిక ఇచ్చిందని, నెయ్యి స్వచ్ఛతకు సంబంధించి ఎస్-విలువ 95.68 నుంచి 104.32 ఉండాలని, కానీ అతి తక్కువగా 20.32 ఉండటంపై ధ్వజమెత్తారు. దీనికి వైసీపీ నేతలు సమాధానం చెబుతారని, గుమ్మడికాయ దొంగల్లా జగన్, వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి ఎందుకు భుజాలు తడుముకుంటున్నారని ఎద్దేవా చేశారు. తప్పులు చేయడం బుకాయించడం వైసిపి నేతలకు అలవాటేనని, శ్రీవారి ప్రసాదం కల్తీ ఘటనపై సిబిఐ ఎంక్వయిరీ కోరే ధైర్యం వైసీపీకి ఉందా అని సవాలు విసిరారు. గతంలో శ్రీవారి పింక్ డైమండ్ చంద్రబాబు ఇంట్లో ఉందంటూ వైసీపీ నేతలు ఆరోపణలు చేశారని, ఐదేళ్ల డైమండ్‌ని ఎందుకు కనిపెట్టలేకపోయారన్నారు. చంద్రబాబు 5 లక్షల కోట్ల అవినీతి చేశాడని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పుస్తకాలేసి ఊరూరు పంచారని, అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఐదు రూపాయల అవినీతిని కూడా ఎందుకు నిరూపించలేకపోయారని అసహనం వ్యక్తం చేశారు. వైసీపీ నేతలు చంద్రబాబుపై విమర్శలు చేయడం మాని శ్రీవారి ప్రసాదం కల్తీపై వెంకటేశ్వర స్వామి భక్తులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ కు విరాళం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: జె.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరద బాధితులకు మేము సైతం అండగా ఉంటామని ముందుకు వచ్చి సీఎం రిలీఫ్ ఫండ్ కు 10వేల 116 రూపాయలు బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు కి అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త నామన శివన్నారాయణ,పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు,కుమ్మరి దేవకరుణ,కుమ్మరి కిరణ్,మార్పు ఆనంద్,యోహాన్, యోనా,వంశి, షాలెం,యలమంద, శ్రీకాంత్, నాగరాజు, విజయ్ కుమార్,రాజు, తదితరులు పాల్గొన్నారు.

## నవయుగ వైతాళికుడు గురజాడ: బండ్రెడ్డి రజిని



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: సమాజంలో ఉన్న రుగ్మతులను పారద్రోలడానికి విశేష కృషి చేసిన మహాకవి నవయుగ వైతాళికుడు గురజాడ వెంకట అప్పారావు అని కొనియాడారు విశ్వహిందూ పరిషత్ పట్టణ కార్యదర్శి బండ్రెడ్డి రజని.బాపట్ల పట్టణం లోని డ్రైవర్స్ కాలనీలో ని ప్రైమరీ స్కూల్ లో గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా బండ్రెడ్డి రజని ఆయనకు ఘన నివాళి అర్పించి ఆయన చేసిన సేవలు , నాటికలు, కవిత్వాలు గురించి చెప్పి పిల్లలకు బిస్కెట్స్ అందచేశారు.

## ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: మీకు తెలుసా...? హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన గ్రామసిరి టి ఐ సంస్థ వారు బాపట్ల ఆర్ట్స్, సైన్స్ కాళాశాల నందు నిర్వ హించడం జరిగింది.ఈ అవగాహన కార్యక్రమం లో కె.వెంకటరావు ప్రాజెక్ట్ మేనేజర్ మాట్లాడుతూ హెచ్.ఐ.వి /ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్ర స్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజ ములో కలసి జీవించాలి,అని తెలియజేశారు. షేక్ బాజీ తునిష డి ఎస్ ఆర్ సి కౌన్సిలర్ మాట్లాడుతు హెచ్.ఐ.వి/ ఎయి డ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు, చికిత్స గూర్చి,కండోమ్ యొక్క ఉపయో గము గూర్చి విద్యార్థులకు తెలిపారు.ఈ కార్యక్రమ ములో ప్రిన్సిపల్ పి. ఆంజినేయులు, డాక్టర్ కె. సుబ్బారా వు, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసార్ కె.భవాని, ఓ ఆర్ డబ్ల్యు ఎస్ షేక్ సర్తజ్ బేగం, ఓ. లక్ష్మి, విద్యార్థులు గ్రామసిరి సిబ్బంది పాల్గొన్నారు.

# వృక్షాలను సంరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత: ఎమ్మెల్యే

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ నిర్వహిస్తున్న స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా 5వ రోజు పట్టణ పరిధిలో 11వ వార్డ్ టీచర్స్ కాలనీ,12వ వర్డ్ వెంగళ విహార్‌లో మెగా శానిటేషన్ డ్రైవ్ లో ముఖ్య అతిథిగా పాల్గొన్న బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు. ముందుగా టీచర్స్ కాలనీ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మొక్కలు నాటి పారిశుద్ధ్య శుభ్రత కార్యక్రమంలో పాల్గొని వార్డులో పర్యవేక్షించి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్ లను, కరపత్రాలను పంపిణీ చేసి ఈ 100 రోజులు ప్రభుత్వం చేసిన మంచి పనులను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ స్వచ్ఛత అభియాన్‌పై ప్రజలకు అవగాహన కల్పించి ప్రతి ఒక్కరూ తమ ఇళ్లు,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అలాగే తడి, పొడి చెత్తను వేరు చేయాలని



కోరారు. స్వచ్ఛమైన గాలి, నీరు ఆహారాన్ని అందించే వృక్షాలను సంరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలనే సంకల్పాన్ని తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు సలగల రాజశేఖర్, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన శివన్నారాయణ,పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, నాయకులు, పురపాలక సిబ్బంది, సానిటరి సిబ్బంది, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# వరద బారిన పడిన చింతమోటు ప్రజల కష్టాలు వర్ణనాతీతం

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ఇటీవల సంభవించిన కృష్ణానది వరదలలో లంక గ్రామాల ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులు వర్ణనాతీతము అని ప్రకాశం జిల్లా వేటపాలెం ఏ. పి.ఎమ్ శ్రీనివాసులు అన్నారు.స్థానికి శాసన సభ్యులు నక్కా ఆనంద్ బాబు సలహా మేరకు మా నియోజకవర్గ ప్రజలు భట్టిప్రోలు,కొల్లూరు మండలాలు పూర్తిగా వరదతో నష్టపోయాయని కావున మానవతా దృక్పథంతో ప్రతిఒక్కరు స్పందినాచాలని పిలుపునిచ్చారు.ఆ పిలుపుని అందుకుని,పుట్టిన ఊరి కోసం ఏదో ఒకటి చెయ్యాలని ఆ గ్రామ వాసి శొంఠి.పూర్ణచం ద్రరావు సీ.సీ కృషి మరియు సహకారం తో భట్టిప్రోలు మం డలం చింతమోటు గ్రామంలో శుక్రవారం వరద బాధితు లకు దుస్తుల కిట్టును వేటపాలెం మండల సమైక్య మరి యు వివో ఏ ల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కారంకివెంకయ్య మాట్లాడుతూ మా



గ్రామం లో పంటలు,పశువులు,గృహాలు పూర్తిగా దెబ్బ తిన్నాయి కావున మా శాసనసభ్యులు ఆనంద్ బాబు చొరవతో అన్ని విధాలా మమ్మలి ఆదుకుంటున్నారు అని తెలియజేసారు. కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కారంకి. వెంకయ్య,మాజీ ఎంపీ టీ సి శొంఠి.సుబ్బారావు,ఉప సర్పంచ్ శొంఠి.రామకృష్ణ ,శొంఠి.నాని,లుక్కా.బాలయ్య, బొర్రా.రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సాగర్- సురక్షిత సాగర్

బాపట్ల, మేజర్‌న్యూస్: సూర్యలంక తీర ప్రాంతం లో ఒడ్డున ఉన్న చెత్త, ప్లాస్టిక్, పర్యావరణ హానికరమైన ఇతర వ్యర్థాలను ఏరి వేసే కార్యక్రమం ఇన్ కాయిన్ , ఎంఎస్-ఎస్ సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ సంస్థ, స్వచ్ఛంద సంస్థలు కలసి శనివారం అంతర్జాతీయ తీర పరిశుభ్రత దినోత్సవం పురస్కరించుకొని స్వచ్ఛ సాగర్ -సురక్షిత సాగర్ అవగాహన వర్క్ షాపు నిర్వహించారు. ఈ వర్క్ షాప్ లో మెరైన్ సీఐ లక్ష్మారెడ్డి, ఇన్ కాయిన్ సంస్థ రాజేష్ ఖన్నా, ఎన్ ఎఫ్ డి బి. సలహాదారు జనార్ధన్, మానవతా సేవా సమితి సత్యనారాయణ, ఎఫ్డిఓ.రవీంద్ర, ఎంపీడీవో శరత్ కుమార్, ఎఫ్. ఎఫ్. పి ఓ. జిల్లా చైర్మన్ సంగాని అనిల్ కుమార్, ఎం



ఎస్ ఎస్ జిల్లా అధ్యక్షులు శ్రీరామ్ మూర్తి, సహకార భారతి జిల్లా అధ్యక్షుడు కె.మల్లికార్జున రావు, టూరిజం మేనేజర్. సురేష్, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ శ్రీనివాసరావు వర్క్ షాప్ లో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు వివిధ సంస్థల సభ్యులకు ఇన్ కాయిన్ వారు సర్టిఫికెట్లు అందజేశారు.

# తిరుమల లడ్డు తయారీలో కల్తీ పదార్థాల మిశ్రమంపై భగ్గుమన్న గోపీచంద్

బాపట్ల మేజర్‌న్యూస్: పరమ పవిత్రమైన తిరుమల క్షేత్రం లో స్వామివారి ప్రతిరూపంగా భావించే స్వామివారి లడ్డు ప్రసాదంలో కమిషన్లకి కక్కుర్తి పడి కల్తీ నెయ్యిని అందునా జంతు వ్యర్థాలతోటి తయారు చేసిన నూనె నుండి తీసిన నెయ్యిని వాడటం ఎంతో బాధాకరం స్వామివారికి ప్రపంచవ్యాప్తంగా ఎందరో కోట్లమంది భక్తుల మనోభావాలను దెబ్బతీసే ఈ చర్యని తీవ్రంగా ఖండిస్తున్నాము అని అర్చక సేవా సంఘం బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బృందావనం గోపీచంద్ తెలియజేశారు అలాగే స్వామివారికి జరిగే కైంకర్యాలలో కూడా గత ఐదు సంవత్సరాలలో ఎన్నో లోపాలు జరిగాయని తెలిసి ఎంతో విచారిస్తున్నాము ఇటువంటి సమయాలలో హిందూ సంఘాలు ధార్మిక పరిషత్తులు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువులందరూ కూడా ఏకతాటిపైకి వచ్చి ఈ విషయాన్ని తీవ్రంగా ఖండించాల్సిన బాధ్యత



అందరికీ ఉంది, ఈ కల్తీ వ్యవహారంలో ఏ అధికారి గానీ ఏ రాజకీయ నాయకుడు గానీ ఎవరైనా సరే ఆ భగవంతుడు విధించే శిక్షకి సిద్ధంగా ఉండాలి రాజకీయ పార్టీలు గాని రాజకీయ నాయకులు గానీ హిందువుల యొక్క మనోభావాలతోటి ఆడుకో వద్దు అని తెలిపారు, ఈ సమావేశంలో అనంత చక్రవర్తి, పరిమి సాయి,ఆమంచి దత్తాత్రేయ శర్మ, విజయ రామ్ గోపాల్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రీడాకారుల ఎంపిక



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: స్థానిక టీ ఎం రావు హై స్కూల్ బట్టిప్రోలులో మండల విద్యాశాఖ అధికారి ఎన్ దేవరాజ్ అధ్య క్షతన శనివారం మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలల పిడి లు పీఈటీల తో సమావేశం మండల కో ఆర్డినేటర్ చేబ్రోలు శ్రీనివాసరావు నిర్వహించారు. పాఠశాలలో చదువుచున్న అండర్ 17బి14 బాలికలకు సోమవారం, మంగళవారం బాలులకు కబడ్డీ ,కోకో, వాలీబాల్, షటిల్ బ్యాట్మెంటన్ మరియు వ్యక్తిగత క్రీడారంగంలో పోటీలు జరుగుతాయని తెలియజేశారు అండర్ 14 అండర్ 17 టీ యం రావు హైస్కూల్ లో బాలికలకు సోమవారం,బాలురకు మంగళవారం జరుగ న్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ పి మల్లికార్జునరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద లూరి రామకోటేశ్వరరావు,అ నుల్ హక్, లక్ష్మీప్రసాద్, నాగేశ్వరరావు పాల్గొన్నారు. బాపట్ల జిల్లా ఎస్జీఎఫ్ఏ వారి ఆదేశం మండల స్థాయి లో ఎంపిక పోటీలు జరుగను న్నాయని తెలియజేశారు. ఈ వార్తకు ఫొటో ఉంది.

## బాలామృతం విశిష్టతను లబ్ధిదారులకు వివరించాలి



నగరం, మేజర్‌న్యూస్: అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా చిన్నపిల్లలు, గర్భవతులు, బాలింతలకు అందజేసే బాల సంజీవని బాలామృతం యొక్క విశిష్టతను ప్రతి కార్యకర్త లబ్దిదారులకు ఆహార ప్రాధాన్యతను తెలియజేయాలని రేపల్లె ప్రాజెక్టు సిడిపిఓ మాణిక్యం అన్నారు. శనివారం పోషకాహార మాసోత్సవంలో భాగంగా ధూళిపూడి సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ లబ్ధిదారులు పోషకవిలువలున్న ఆహారాన్ని తీసికోవాలన్నారు. అనంతరం తక్కువ ఖర్చుతో అధిక పోషక విలువలున్న ఆహార పదార్థాల స్టాలును ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజరు ఎల్. మంజుల, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ఎఎన్ ఎం, ఎంఎల్‌హెచ్‌పిలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధే కూటమి అజెండా: జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం సుపరి పాలన అందించేందుకు యజ్ఞంలా పనిచేస్తుందని జెడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య అన్నారు. మండలంలోని కూచిన పూడి పంచాయితీ కార్యాలయంలో శనివారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య, ప్రత్యేక అధికారి జేడి ఫిష్ రిష్ సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుబ్బయ్య మాట్లాడుతూ గత పాలకుల దోపిడీ దౌర్జన్యాలు దుర్మార్గాలతో గాడిద తప్పిన రాష్ట్రాన్ని మళ్ళీ గాడిన పెట్టేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్ని షల శ్రమిస్తున్నారని నిండు మనసుతో ప్రజలు ఆశీర్వదిస్తే రాష్ట్రాన్ని నెంబర్ వన్ చేసి చూపుతారని సుబ్బయ్య స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం భూములు అన్ని తాకట్టు పెట్టిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కిందన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బేతపూరి రాజేశ్వరి, ఎంపీటీసీ మరి యు కార్యదర్శి ప్రవంతి టిడిపి నాయకులు ఎల్లారయ్యా, కార్యకర్తలు పాల్గొన్నారు.



# చినుకు పడితే చిత్తడే... అధికారులు పట్టించుకోండయ్యా

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: బురద మయమైన నీటి కుంటల్లో బస్ స్టాప్ వద్ద నిల్చున్న ప్రయాణికుల ఆవేదన అర్థం చేసుకొని అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేశారు. పిట్టలవానిపాలెం బస్ స్టాప్ నిర్వహణ అధ్వాన్నంగా ఉంది, ము ఖ్యంగా వర్షాకాలంలో, ప్రజా రవాణాపై ఆధార పడే ప్రయాణికులు బురద గుంట లలో నిలబడవలసి వస్తుంది లేదా బస్సు వచ్చిన ప్పుడు తడిసి మురికిగా మారే ప్రమాదం ఉంది. ప్రతి వర్షాకాలంలో ఇది ఒక పీడకల అని పిట్టల వానిపాలెం నుండి రోజువారీ ప్రయాణికులు తెలిపారు. గత ప్రభుత్వంలో నాసిరకమైన మర మ్మత్తులు చేసి ప్రయాణికుల కన్నీళ్లు తుడిచారని కూటమి ప్రభుత్వంలో శాశ్వతంగా ఉండిపోయే సిసి రోడ్లతో అత్యాధునిక వసతులు కల్పించాలని కోరారు.



# అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా సుపరిపాలన




**మొదటి పేజీ తరువాయి** ఇస్తామన్నారు. పంటల దిగుబడి వచ్చిన తదుపరి మార్కెటింగ్ చేసుకునే అవకాశం కల్పిస్తామని తెలిపారు. మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే పింఛన్ నగదు పెంపుతోపాటు, 16,437 టీచర్ పోస్టులు విడుదల చేసినట్లు వివరించారు. ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్న తరు ణంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశామని తెలిపారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి నాణ్యమైన మద్యం అందుబాటులోకి తెచ్చామన్నారు. మద్యం విక్రయాలలో పూర్వ విధానాన్ని అమలులోకి తీసుకువచ్చినట్లు వివరించారు. యద్దనపూడి నా స్వగ్రామం, మండలంలో అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతా మని హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉంటామని స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సుపరిపాలన అందిస్తుందని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. గ్రామాలలో సైతం మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించిందన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి రూ.1,450 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. వేతన జీవులకు ప్రతినెల సకాలంలో వేతనాలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే సాధించిన ప్రగతిని ప్రజలు గుర్తించాలన్నారు. ప్రజల నమ్మకాన్ని మరింత స్థిరపరచడానికే రాష్ట్రాన్ని వంద రోజుల్లోనే ప్రగతి పథంలో నడిపిస్తుందని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు నడుస్తుందన్నారు. ప్రజల సమస్యలన్నింటిని పరిష్కరించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. బాధ్యతగల ప్రభుత్వం ప్రజల సంక్షేమంపై దృష్టి పెట్టిందన్నారు. యద్దనపూడి మండలంలో అభివృద్ధి పనులకు రూ.25కోట్ల నిధులను విడుదల చేయడం అభినందనీ యమన్నారు. మంత్రి పుట్టిన ప్రాంతమైన యద్దనపూడిలో అభివృద్ధి కార్యక్రమాలను తక్షణమే ప్రారంభించడం సంతోషదాయకమన్నారు. రూ.2.5 కోట్ల నిధులతో ఉపాధి హామీ పనులు ఇప్పటికే ప్రారంభించినట్లు తెలిపారు. యద్దనపూడి మండలంలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జి.రవీందర్ మండల ప్రత్యేక అధికారి వై.రామకృష్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## యద్దనపూడి అభివృద్ధికి పూర్తి సహకారం



**మొదటి పేజీ తరువాయి** రవికుమార్ చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 45 వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఇప్పటికే 15వేల కనెక్షన్లు ఇచ్చామన్నారు. పర్చూరు నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. త్వరలో విద్యుత్ కండక్టర్ ఏర్పాటు చేస్తామన్నారు. ఏడు గ్రామాలకు విద్యుత్ ఉప కేంద్రం ద్వారా నాణ్యమైన విద్యుత్ అందుతుందన్నారు. యద్దనపూడి మండల అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమ కార్యక్రమాలనే చేపడుతుందని పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులనే చేపడుతుందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే విద్యుత్ ఉప కేంద్రం నిర్మాణానికి నిధులు విడుదల చేయడం అభినందనీయమన్నారు. యద్దనపూడి ప్రజలకు విద్యుత్ సమస్యలన్నీ తీరిపోతాయన్నారు. రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్వగ్రామమైన యద్దనపూడిపై ప్రత్యేకంగా మమకారం చూపి అభివృద్ధికి సహకరిస్తున్నారని అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కలెక్టర్ జె.వెంకటమురళి, ఆర్డీవో జి.రవీందర్, విద్యుత్ శాఖ ఎస్ఈ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## బాలినేని స్వాగత ఫ్లెక్సీలపై రగడ

**మొదటి పేజీ తరువాయి** తాము కలిసి పని చేసే ప్రసక్తే లేదని తెలుగు తమ్ముళ్లు స్పష్టం చేశారు. గత ఐదేళ్ళ వైసిపి కాలంలో ఆయన వలన ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మాపై దాడులు, అక్రమ కేసులు పెట్టి నానా ఇబ్బందులకు గురి చేశారని పేర్కొన్నారు. అలాంటి వ్యక్తి కూటమిలోని జనసేనలోకి వస్తే మేం ఎలా కలిసి పని చేయాలని ప్రశ్నిస్తున్నారు. ఒంగోలులో మాత్రం బాలినేనితో కలిసి టిడిపి క్యాడర్ కలిసి పనిచేస్తే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

జనసేన పెద్దలు పునరాలోచించాలి

బాలినేని శ్రీనివాసరెడ్డిని జనసేనలోకి తీసుకునే అంశాన్ని పార్టీ పెద్దలు పునరాలోచించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు సూచించారు. ఒంగోలు టిడిపి, జనసేన కార్యకర్త మనోభావాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. ఆయన రాక వలన ఒంగోలు కూటమిలో వివాదాలు తప్ప సజావుగా సాగిపోయే విధానం ఉండదని సూచిస్తున్నారు. ఒక వేళ పార్టీలోకి తీసుకొంటే ఒంగోలులో మాత్రం కూటమిలో జనసేనతో కలిసి పని చేసే ప్రసక్తే లేదని టిడిపి నేతలు శ్రీనివాసులు స్పష్టం చేశారు.



## సైబర్ నేరగాళ్ళ పట్ల అప్రమత్తంగా ఉండాలి

### ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్. దామోదర్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : విదేశాల్లో నివసిస్తున్న మీ వాళ్ళు కేసుల్లో ఇరుక్కున్నారని చెప్పి మీకు ఫోన్ చేసి, వారిని కేసు నుండి విడిపించే నెపంతో వారి కుటుంబ సభ్యుల నుండి పెద్దమొత్తంలో కాచేస్తున్న సైబర్ నేరస్థుల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ సూచించారు. శనివారం పత్రికా ప్రకటన ద్వారా పలు విషయాలు తెలియజేశారు. దేశాల్లో లేదా ఇతర రాష్టాల్లో ఉంటున్న మీ వాళ్ళు, అక్కడ ఎదో ఒక నేరంలో ఇరుక్కున్నారని, వారిపై కేసు నమోదు అయ్యిందని సైబర్ నేరగాళ్లు మీకు ఫోన్ చేస్తారు. విదేశాల్లో లేదా ఇతర రాష్ట్రాల్లో చదువుకుంటున్న లేదా ఉద్యోగం చేస్తున్న మీ వాళ్ళ వివరాలు అన్ని కరెక్ట్ గా చెబుతారు. వివిధ డిపార్టుమెంటు వాళ్ళు పంపినట్టు ఉండే ఫేక్ డాకుమెంట్స్ లేదా నోటీసులు మీకు పంపించి, పోలీస్ డిపార్టుమెంటు అధికారుల్లాగా మీతో మాట్లాడుతూ, మిమల్ని నమ్మించే ప్రయత్నం చేస్తారు. మీ వాళ్ళు చాల పెద్ద కేసులో ఇరుక్కున్నారు, ఎప్పటికి బయటకి రారని బాగా భయపెడతారు, తరువాత మిమ్మల్ని వీడియో కాల్ లోకి తీసుకోని రకరకాల ప్రశ్నలు అడుగుతూ, మీ పిల్లలకి కాల్ చేయనివ్వకుండా చేస్తారు. వీడియో కాల్ కట్ చేస్తే , మీ వాళ్ళని ఆ నేరంలో నుండి బయటపడేలా చేయడానికి మా నుండి ఏటువంటి సహాయం ఉండదని బెదిరిస్తారు. చివరగా మీ వాళ్ళు ఆ కేసు నుండి నుండి బయటపడేలా చేస్తామని చెప్పి, పెద్ద మొత్తంలో డబ్బు ని దోచేస్తారన్నారు. సైబర్ నేరాల పట్ల అవగాహనతో ఉండండి - మీరు సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కి కాల్ చేయండి లేదా https://cybercrime.gov.in/ వెబ్ సైట్‌లో నమోదు చేయండి తెలిపారు.

## తీరంలో స్వచ్ఛ సాగర్ సురక్షిత సాగర్ బృందం పరిసరాలు శుభ్రం

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: బీచ్ పరిసరాలను పరిశుభ్రం చేయడం స్వచ్ఛ సాగర్ సురక్షిత సాగర్ లక్ష్యమని జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ సెక్రెటరీ తన్నీరు బాలాజీ అన్నారు. శనివారం అంతర్జాతీయ తీర పరిశుభ్రత దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తపట్నం నుండి భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు నేతాజీ ట్రూప్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గ్రూప్, సావిత్రిబాయి ఫ్లాక్ విద్యార్థులు పాల్గొని తీర ప్రాంతంలో ఉన్న వ్యర్థాలను, ప్లాస్టిక్లను ఏరి వేయడం జరిగింది. కొత్తపట్నం బీచ్ ప్రాంతాన్ని శుభ్రంగా తయారు చేయడంలో 208 మంది పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా స్కౌట్ అండ్ గైడ్స్ సెక్రెటరీ తన్నీరు బాలాజీ మాట్లాడుతూ అదేవిధంగా సముద్ర తీర ప్రాంతాన్ని కూడా పరిశుభ్రంగా ఉంచాలని అంతర్జాతీయంగా ఈ కార్యక్రమం జరగడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా ట్రైనింగ్ కమిషనర్ కెవి శేషారావు, జిల్లా కోశాధికారి పర్రె వెంకట్రావు, ఫ్లాక్ లీడర్ కె.పద్మశ్రీ, స్కౌట్ మాస్టర్ చెక్క కోటేశ్వరరావు పాఠశాల ఉపాధ్యాయులు సురేంద్రబాబు, బాలాజీ, నరసింహారావు, వెంకట కృష్ణయ్య, శేషగిరి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పవన్ మాటే నాకు శాసనం

### అధినేత వ్యక్తిత్వం, ఆశయాలు బాగా నచ్చాయి

### 26న అనుచరులతో పవన్‌కల్యాణ్ సమక్షంలో పార్టీ తీర్థం

### క్యాడర్‌ను కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

### మీడియాతో ప్రముఖ పారిశ్రామికవేత్త కంది రవిశంకర్



ఒంగోలు, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ అధినేత, డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ వ్యక్తిత్వం, అశయాలు నాకు బాగా నచ్చాయని, ఈనెల 26న జనసేన పార్టీలోకి చేరుతున్నట్లు ప్రముఖ పారిశ్రామికవేత్త, రవిశంకర్ గ్రూప్స్ అధినేత కంది రవిశంకర్ వెల్లడించారు. పవన్ కల్యాణ్ మాటే నాకు శాసనం, పార్టీ సిద్ధాంతాలకు లోబడి ప్రకాశం జిల్లాలో అందరిని కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని శనివారం నగరంలోని రవి ప్రియ మాల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో తెలియజేశారు. పవన్ కల్యాణ్‌తో భేటీ నా జీవితంలో ప్రత్యేక అనుభూతికిగా మిగిలిపో తుందన్నారు. ఆయన వ్యక్తిత్వం, ఆశయాలు నాకు ఎంతో బాగా నచ్చాయని, తనకు కలిసి పార్టీలో పని చేయాలని అడిగిన వెంటనే ఒప్పుకున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈనెల 26న అనుచరులతో కలిసి మంగళగిరిలో అధినేత పవన్‌కల్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలోకి చేరుతున్నట్లు తెలిపారు. ప్రకాశం జనసేన నాయకులు, జన సైనికులు, వీర మహిళలను కలుపుకొని పార్టీని బలోపేతం చేస్తామని ఆయన తెలిపారు.

## తిరుపతి లడ్డును అపవిత్రం చేసిన జగన్‌రెడ్డిని కఠినంగా శిక్షించాల్సిందే: నూకసాని బాలాజీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: పరమ పవిత్రమైన తిరుపతి లడ్డూను కూడా గత వైసీపీ ప్రభుత్వం అపవిత్రం చేసిందని, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బ తీసిందని ప్రకాశం జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ జెడ్పీ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ ధ్వజమెత్తారు. దీని వెనుక ఎంతటి వారున్నా సరే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. తిరుపతి లడ్డూలో స్వచ్ఛమైన ఆవు నెయ్యి వాడటం ఆనవాయితీగా వస్తుందని, ఈ విషయంలో ఇప్పటివరకు పనిచేసిన ముఖ్యమంత్రులు ఎవరూ రాజీపడలేదని తెలిపారు. అయితే గత వైసీపీ ప్రభుత్వం కమీషన్లకు కక్కుర్తి పడి ఆవు నెయ్యిని సరఫరా చేసే నందిని డెయిరీ కాంట్రాక్టును మార్చివేసిందని, తక్కువ ధరకు కల్తీ నెయ్యి సరఫరా చేసే వారికి కాంట్రాక్టును కట్టబెట్టిందని ఆరోపించారు. తిరుపతి లడ్డూలో జంతువుల కొవ్వుతో తయారుచేసిన నెయ్యిని వాడారని పరీక్షల్లో తేలిందన్నారు. టీటీడీ స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థ అని, ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా టీటీడీకి ఇవ్వదని, టీటీడీనే భక్తుల నుంచి వచ్చిన విరాళాలను అనేక సేవా కార్యక్రమాలను వినియోగిస్తుందని తెలిపారు. అలాంటప్పుడు తక్కువ ధరకు నెయ్యిని సరఫరా చేస్తామని శ్రీవారి భక్తులలో ఆవేశం కట్టలు తెంచుకుంటుందని తెలిపారు. దోషులను కఠినంగా శిక్షిస్తేనే భక్తుల కోపం తగ్గుతుందని స్పష్టం చేశారు.


## PUBLIC NOTICE

THIS IS TO INFORM THAT BHARAT PETROLEUM CORPORATION LTD (BPCL) IS PROPOSING TO ESTABLISH A RETAIL OUTLET AT S.Y.NO 265, 266/1D, 266/2D, ONGOLE TOWN. PRAKASAM DIST. ON YERRA HARI KRISHNA S/O ANJANEYULU, RESIDENT OF ULICHI VILLAGE, ONGOLE MANDAL, PRAKASAM DISTRICT ON SITE ADMEASURING 550.40 SQUARE MEATERS BOUNDED ON **EAST** BY 20 FEETS ROAD, THIS SIDE 85 FEETS, **SOUTH** BY MANGAMURU DONKA, THIS SIDE 65 FEETS, **WEST** BY PLOT NO.17, GORREPATI SUDHAKAR, THIS SIDE 89.3 FEETS, **NORTH** BY PLOT NO.24, GOVAKA NARAYANA RAO, THIS SIDE 65 FEETS.

IF ANY PERSONOR ENTITY (ORGANIZED OR UNORGANIZED) IS HAVING ANY RIGHT OR CLAIMIN ANY MANNER OVER THE SAID PROPERTY. THE SAME MAY BE INTIMATED TO THE UNDERSIGNED AT THE BELOW MENTIONED ADDRESS ALONG WITH RELEVENT ABD NECESSARY TITLE DOCUMENTS TO SUPPORT THEIR CLAIM WITH IN 10 DAYS FROM TODAY

FORCONTACT:

**TERRITORY MANAGER (RETAIL) VIJAYAWADA**
**BHARAT PETROLEUM CORPORATION LIMITED**
KONDAPALLI DEPOT (TOP)
PINAPAKA VILLAGE AND POST
VIJAYAWADA521228.ANDHRAPRADESH
9440284138

## మల్లవరప్పాడులో విగ్రహాలు పరిశీలించిన మంత్రి డాక్టర్ స్వామి



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని మల్లవరప్పాడు గ్రామంలో నేడు దామచర్ల ఆంజనేయులు జయంతి సందర్భంగా ఆవిష్కరించునున్న మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్, మాజీ మంత్రి దివంగత దామచర్ల ఆంజనేయులు విగ్రహాలను శనివారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్‌తో పాటు, నాయకులకు మంత్రి డాక్టర్ స్వామి పలు సూచన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

ఉలవపాడు, గుడ్లూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మంచి పాలన అందిస్తోందని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో కందుకూరు నియోజక వర్గం శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శనివారం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 100 రోజుల కూటమి పాలనలో సీఎం చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలతో ప్రజల చేత ఇది మంచి ప్రభుత్వం అనిపించుకుందన్నారు. పెన్షన్ 4000, వికలాంగుల పెన్షన్ 6000, అన్న క్యాంటీన్లు యువత భవిష్యత్తుకు మెగా డీఎస్సీ ప్రజల ఆస్తుల భద్రతకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, వరద బాధితు లను ఆదుకోవడం లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు సాగు తోందన్నారు. కేంద్రం,రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాలు ఉన్నాయని, ప్రజల కోసమే పని చేస్తున్నాయని తెలిపారు. సుపరిపాలన అందించటమే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. గుడ్లూరు పంచాయతీకి ఇటీవల 15 లక్షల రూపాయలు మంజూరయ్యాయని ఎమ్మెల్యే చెప్పారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నిర్మించిన సుమారు 400 ఇళ్లకు బిల్లులు రావాల్సి ఉందని, అవన్నీ త్వరలోనే క్లియర్ అవుతా య న్నారు.జగన్ ప్రభుత్వంలో పెండింగ్ బిల్లులు కూడా చెల్లించమని ఆదేశాలిచ్చిన గొప్పనేత చంద్రబాబు అని తెలిపారు.గ్రామాల్లో మూడు పట్టణాల్లో రెండు సెంట్లు చొప్పున ఇల్లు లేని పేదలకు త్వరలో స్థలాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం తెలుగుదేశం, జనసేన నాయకులను ఎన్నో ఇబ్బందులకు గురిచేసిం దని వారిపై పెట్టిన అక్రమ కేసులను డిసెంబర్ లోగా రద్దయిపోతాయన్నారు. ప్రజలను పదేపదే ఆఫీసుల చుట్టూ తిప్పుకోకుండా పనులు చేయాలని ప్రభుత్వ అధికారులకు ఎమ్మెల్యే నాగేశ్వరరావు సూచించారు. న్యాయమైన అన్ని సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ పథకాలపై గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేసి అవగాహన కల్పించాలని,ప్రతి విషయంలో ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్నారు.ముందుగా గుడ్లూరు బస్టాండ్ సెంటర్లో పలువురు ఇళ్లకు వెళ్లి, వంద రోజు ల పాలన ప్రగతిని ఎమ్మెల్యే నాగేశ్వరరావు వివరిం చి కరపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, తహశీల్దార్ స్వర్ణ, వివిధ శాఖల అధికారులు, మండల టిడిపి అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, సర్పంచ్ పాలకీర్తి శంకర్, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## సంక్షోభంలోనూ సంక్షేమం అందించిన ప్రభుత్వం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: సంక్షోభంలో కూడా ప్రజలకు సంక్షేమంను అందిస్తున్నది కూటమి ప్రభుత్వమని శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మరాజు అన్నారు. మండల కేంద్రం కర్లపాలెం సచివాలయం వద్ద ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం శనివారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ బాపట్ల సమన్వ కర్త నామన శిమన్నారాయన మాట్లాడుతూ కృష్ణార్జు నులు లాగా ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నారన్నారు.శాసనసభ్యులు నరేంద్రవర్మరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మెగా డిస్సీ ప్రకటించడం ,పెన్షన్లు పెంపుదల ,పేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లు ,ల్యాండ్ టైటిలింగ్ రద్దు వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఎన్నికల హామీలు అయిన సూపర్ సిక్స్ పథకాలు ఆరు నెలల్లో ప్రభుత్వం అమలు చేసేందుకు ప్రభు త్వం నడుం బిగించిందన్నారు. అనంతరం ఇంటింటికి తిరిగి మన మంచి ప్రభుత్వం స్టిక్కర్లును గోడలకు అంటించి కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి రవికు మార్, ఆర్ డి ఓ రవీంద్ర ,తహశీల్దార్ వెంకటరత్నం, ఇంచార్జి ఎంపీడీఓ ఏలీషా బాబు, గ్రామ సర్పంచ్ నక్కా లలిత కుమారి ,జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, మండల, గ్రామ పార్టీల అధ్యక్షులు వై భూపతిరావు, షేక్ బాజి, నక్కల వెంకటస్వామి, మాడా శ్రీనివాస రావు,చిన్న ,బ్రహ్మయ్య, ఏపిఎం శ్రీనివాసులురెడ్డి,షేక్ బాష, మండల స్థాయి ఏఈలు ,కార్యదర్శి మోదీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## పౌష్టికాహార మాసోత్సవాల్లో ఎమ్మెల్యే ఇంటూరి

ఉలవపాడు, గుడ్లూరు, మేజర్‌న్యూస్: గుడ్లూరు అంగన్వాడి ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాల్లో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోషకాహార కిట్లు పంపిణీ చేసి సిబ్బంది తయారుచేసిన వంటకాలను పరిశీలించారు. గర్భిణీలకు సీమంతాలు ఏర్పాటు చేయగా వారికి ఆశీర్వచనాలు అందజేశారు. అదే ప్రాం గణంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ అరుణ, వైద్యాధికారి మారుతీరావు, ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, తహశీల్దార్ స్వర్ణ, మండల టిడిపి అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, అంగన్వాడి సిబ్బంది, వైద్య సిబ్బంది, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## ప్రభుత్వాసుపత్రికి రూ.1,90 లక్షలు విరాళం

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాల అభివృద్ధికి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి పలువురు దాతలు శనివారం రూ.1,90 లక్షలు విరాళాలు అందజేశారు. వెలిగండ్ల మండలం కెపి అగ్రహారం గ్రామానికి చెందిన ఏరువా చెంచిరెడ్డి రూ.50వేలు, కనిగిరి పట్టణానికి చెందిన బివిఆర్ రూ.10 వేలు, రమణారెడ్డి రూ.10 వేలు, శ్రీనివాసరెడ్డి రూ.10 వేలు, గోవింద ప్రసాద్ రూ.5 వేలు, వెంకటేశ్వరరెడ్డి రూ.5 వేలు, ప్రకాష్ రూ.5 వేలు, కృష్ణ రూ.10 వేలు, మూర్తి రూ.5వేలు, ముక్కంటి రూ.10 వేలు, శేఖర్ రూ.5 వేలు, బాలు రూ.10వేలు, ఏఆర్ రాజు రూ.25 వేలు, ముత్యాల శ్రీను రూ.10 వేలు, బారా ఇమామ్ రూ.10 వేలు అందజేశారు. అలాగే దాసరి శ్యామల రూ.10 వేలు విరాళాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. పేదలకు వైద్యం అందించే ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికోసం విరాళాలు అందజేసిన దాతలను ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, బి.తిరుపతిరెడ్డి, ముత్యాల శ్రీనివాసులురెడ్డి తదితరులు ఉన్నారు.



## నేడు రేగులచెలకలో 'ఇది మంచి ప్రభుత్వం'

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం వందరోజుల పాలనపై ప్రజలకు వివరించడానికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇదిమంచిప్రభుత్వం కార్యక్రమం ఆదివారం ఉదయం 10గంటలకు మండలంలోని రేగులచెలక గ్రామపంచాయతీలో నిర్వహించనున్నట్లు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పాల్గొంటారని మండలంలోని తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబో యిన వెంగయ్య, మండల తెలుగుయువత అధ్యక్షు డు,స్థానిక సర్పంచ్ బత్తుల కృష్ణకుమారి రమణయ్య తెలిపారు. ఈసందర్భంగా సమావేశస్థలాన్ని పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ సహకా రంతో అధికారం చేపట్టిన 100రోజుల పాలనలో అభి వృద్ధి సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చి ఎన్నికల సందర్భ ంగా ప్రకటించిన కొన్నిహామీలను అమలుచేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రజాసమస్యల పరిష్కరిస్తూ పాలనా వ్యవస్థలో మార్పులు తీసుకువచ్చి ప్రజాప్రభు త్వం మంచిప్రభుత్వంగా ప్రజలకు వివరించడానికి అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు ప్రజలను సమన్వయం చేసి ఇదిమంచి ప్రభుత్వం కార్యక్రమం చేపట్టినట్లు మండలంలోని ఎన్డీఏ కూటమి ప్రజాప్ర తిని ధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి.వెంగయ్య, బత్తుల రమణయ్య, యన్.సి. మాలకొండయ్య, నన్నసాని వరలక్ష్మయ్య యాదవ్, ఏ.రామకృష్ణంరాజు, డి.ఆదినారాయణ, బి.వెం కటాద్రి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## కృత్రిమ మేధతో అద్భుత ఫలితాలు

నగరం, మేజర్‌న్యూస్: రాబోయే మానవ సమాజం పూర్తిగా కృత్రిమ మేధ గొడుగు క్రిందకు వచ్చేస్తోందని, ఇప్పటికే విద్య, వైద్యం, సేవా, పారిశ్రామిక రంగాలు, రవాణా, మానవ వనరులు, మరెన్నో రంగాలు ఈ కృత్రిమ మేధను ఉపయోగించి అద్భుత ఫలితాలు పొందుతున్నారని స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల విశ్రాంత కామర్స్ అధ్యాపకులు పేరం జయశీలరావు అన్నారు. శనివారం మండల కేంద్రమైన నగరం శాంతి నికేతన్ ప్రాథమికోన్నత పాఠశాలలో కృత్రిమ మేధపై నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఇంటర్నెట్‌లో నిక్షిప్తమైన సమాచారాన్ని అతి తక్కువ సమయంలో వెతికి ఏఐ తెస్తుందన్నారు. మనిషి తనకోసం తయారు చేసుకున్న మేధస్సుగా మానవ వికాసంలో నిప్పు, చక్రం, యంత్రం, విద్యుత్, కంప్యూటర్, సెల్‌ఫోన్‌లాంటివి నేటి మానవుని జీవనశైలిని, ప్రగతిని ఊహకందని రీతిలో మార్చివేశాయన్నారు. ఆధునిక నాగరీకుడుగా మానవుడు పరిణామం చెందేందుకు ఈ ఆవిష్కరణలు ఎంతో ఉపయోగపడ్డాయన్నారు. ఏఐ సాంకేతికతతో పనిచేసేందుకు కంప్యూటర్లకు శిక్షణ ఇచ్చి అందుకు కొంత సమాచారాన్ని అందిస్తే మనకు కావాల్సిన సమాచారాన్నంతా ఇట్టే అందజేస్తుందన్నారు. ఆన్‌లైన్‌లో డిజిటల్ స్క్రీన్‌పై విద్య, ఈ-లైబ్రరీలు ఏఐ విద్యారంగాన్ని సమూలంగా మార్చివేసిందని, వ్యవసాయంలో విత్తనం వేసిన దగ్గర నుంచి పంట చేతికొచ్చేంత వరకు అన్ని విషయాల్లో ఏఐతోనే నెరవేరుతున్నాయన్నారు. ఆధునిక రవాణా రంగంలో డ్రైవర్లులేకుండా నడిచే కార్లు రాబోతున్నాయని, ఇప్పటికే శ్రమలేకుండా విమాన పైలట్లు సరైన మార్గంలో నడుపుతున్నారని గుర్తు చేశారు. అంతరిక్షంలోకి రాకెట్ల ప్రయోగం, పరిశోధనలకు ఏఐనే ఉపయోగిస్తున్నారని, దీనితో సమాజ స్వరూపాన్నే మార్చివేయనుందని తెలిపారు. రాబోయే కాలంలో 100 మంది చేసే పని ఒక్క రోబో చేయగలదని, ఫలితంగా నిరుద్యోగ సమస్య ఎదురౌతుందంటూ 2023 నాటికి ఏఐ కారణంగా ప్రపంచ వ్యాప్తంగా 50 కోట్ల ఉద్యోగాలు ఖాళీ అవుతాయని, ఏఐ, మెషీన్ లెర్నింగ్ తప్పనిసరిగా నేర్చుకోవాల్సిన పరిస్థితి నెలకొందని, అలాంటి వారికే ఉద్యోగావకాశాలు పుష్కలంగా వుంటాయని జయశీలరావు అన్నారు. సమావేశంలో బౌద్ధ రచయిత బొర్రా గోవర్ధనరావు, పాఠశాల టీచర్లు, శివపార్వతి, పుష్ప పాల్గొన్నారు.



## బూచేపల్లికి పోశం శుభాకాంక్షలు

తాళ్లూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచే పల్లి శివప్రసాద్ రెడ్డికి మాజీ ఎంపీపీ పోశం మధుసూదన్ రెడ్డి బొకే అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్య క్రమంలో పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కేజీబీవీ విద్యాలయాన్ని పరిశీలించిన
# ఎమ్మెల్యే ఇంటూరి



ఉలవపాడు, గుడ్లూరు, మేజర్‌న్యూస్: గుడ్లూరు మండలం మొగుళ్ళూరులోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శనివారం పరిశీలించారు. విద్యాలయం ప్రాంగణంలో వంటగది,ఇతర రూములను, పారిశుధ్యాన్ని పరిశీలించారు. తరగతి గదులకు వెళ్లి సౌకర్యాలు ఎలా ఉన్నాయో విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. విద్యాలయంలో 200 మందికి పైగా విద్యార్థినులు ఉంటున్నారని, ఈ ఏడాది కొత్తగా జూనియర్ కాలేజీ తరగతులు ప్రారంభించినట్లు ప్రిన్సిపల్ అమృత జ్యోత్స్న ఎమ్మెల్యేకు వివరించారు.విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని, ఆహార పదార్థాలు పరిశుభ్రంగా ఉండేలా జాగ్రత్త తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. విద్యార్థినులకు పూర్తిస్థాయి రక్షణ కల్పించాలన్నారు. అలాగే విద్యాలయం ప్రహరీ ఎత్తు పెంచి గ్రిల్స్ ఏర్పాటు చేయడంతోపాటు బయట వైపు లైట్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. బయట జంగిల్ క్లియరెన్స్ చేయాలని సూచించారు. అవసరమైతే పంచాయతీ నుంచి నిధులు తీసుకొని అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. ఎమ్మెల్యే వెంట మండల టిడిపి అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, పలువురు నాయకులు ఉన్నారు.

# జగన్‌రెడ్డి పాలనలో టీటీడీ అపవిత్రం

- శ్రీవారి లడ్డును కల్తీ చేసిన దోషులను కఠినంగా శిక్షించాలి
- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి

టంగుటూరు, మేజర్‌న్యూస్: గత 5 ఏళ్లలో టీటీడీని అపవిత్రం చేసింది మీరు కాదా జగన్ రెడ్డి ? కోట్లాది మంది భక్తులు అమృతంలా భావించే శ్రీవారి ప్రసాదాన్ని కల్తీ చేసి భక్తుల మనోభావాలు దెబ్బతీశారు. ఈ పాపం ఊరికే పోదు.. లడ్డుకు వాడే నెయ్యిలో జంతువుల కొవ్వు ఉన్నట్లు ఎన్‌డిడిబి కాఫ్ నివేదిక చెప్పింది. నెయ్యి స్వచ్ఛతకు సంబంధించి ఎస్-విలువ 95.68 నుంచి 104.32 ఉండాలి కానీ అతి తక్కువగా 20.32 ఉంది. దీనికి వైసీపీ నేతలు సమాధానం చెబుతారు? తప్పులు చేయడం బుకాయించడం వైసిపి నేతలకు అలవాటే. శ్రీవారి ప్రసాదం కల్తీ ఘటనపై సిబిఐ ఎంక్వయిరీ కోరే ధైర్యం వైసీపీకి ఉందా? ఆరోపణలు చేయడం అసత్యాలు, అబద్ధాలతో ఎదుటివారిపై బురద చల్లడం వైసీపీ నైజం. గతంలో శ్రీవారి పింక్ డైమండ్ చంద్రబాబు నాయుడు ఇంట్లో ఉందంటూ వైసీపీ నేతలు ఆరోపణలు చేశారు. గత ఐదేళ్లు ఆ పింక్ డైమండ్ ని ఎందుకు కనిపెట్టలేకపోయారు? చంద్రబాబు నాయుడు 5 లక్షల కోట్ల అవినీతి చేశాడని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పుస్తకాలేసి వైసీపీ నేతలు ఊరూరు పంచారు కదా. మీరు అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఐదు రూపాయల అవినీతిని కూడా ఎందుకు నిరూపించలేకపోయారు ? వైసీపీ నేతలు చంద్రబాబు నాయుడుపై విమర్శలు చేయడం మాని శ్రీవారి ప్రసాదం కల్తీపై వెంకటేశ్వర స్వామి భక్తులకు సమాధానం చెప్పాలి.


# ఆర్య వైశ్య రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ రేసులో గునుపూడి



పొదిలి, మేజర్‌న్యూస్: ఆర్యవైశ్య రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ రేసులో ముందంజలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ ఉన్నారు. నామినేటెడ్ పదవికి సంబంధించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ ఫైల్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ మంగళగిరి పార్టీ రాష్ట్ర కార్యాలయంలో పరిశీలిం చినట్లు విశ్వాసనీయ సమాచారం. టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ యాదవ్ ను మర్యా దపూర్వకంగా కలిసి నామినేటెడ్ పదవి గురించి ఆయన దృష్టికి కూడా గును పూడి భాస్కర్ తీసుకెళ్లినట్లు తెలుస్తుంది.

# వరదల్లో మున్సిపల్ కార్మికుల సేవలు అభినందనీయం

## ఎమ్మెల్యే మాలకొండయ్య



చీరాల, మేజర్‌న్యూస్: స్వచ్ఛతా హీ సేవా 2024 కార్యక్రమంలో భాగంగా వరద బాధితుల సహాయక చర్యలలో పాల్గొన్న పారిశుధ్య కార్మికులను చీరాల ఎమ్మెల్యే శ్మద్దులూరి మాలకొండయ్య అభినందించారు. ఈ సందర్భంగా కార్మికులకు శ్యాలువాలతో ఘన సన్మానం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఊరును శుభ్రంగా ఉంచే పారిశుధ్య కార్మికులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అని అన్నారు. అనంతరం మెడికల్ క్యాంపు నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ చక్రవర్తి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బింగినపల్లిలో 'ఇది మంచి ప్రభుత్వం'



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, వృద్ధులు వికలాంగులు, సచివాలయ వాలంటరీ వ్యవస్థ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్యనారాయణ సూచనలతో మండల పరిధిలోని బింగినపల్లి గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. 100 రోజుల పాలనలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ప్రతి ఇంటికి తిరిగి వివరించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీతోనే సాధ్యపడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ ఉద్యోగులు, తెలుగుదేశం పార్టీ నాయకులు సన్నిబోయిన మాలకొండయ్య, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూడి రోషి రెడ్డి, నూకసాని సుధాకర్, నూకసాని శివ కోటయ్య, నూకసాని ప్రసాదు, మాదాల రాంబాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పేదల అభివృద్ధే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యం




వెలిగండ్ల, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో పేద ప్రజలకు సంక్షేమాన్ని అందించే మంచి పరిపాలన సాగుతుందని అభివృద్ధి చేయడమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం మండలంలోని వెదుళ్ళ చెరువు గ్రామపంచాయతీలో జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజుల్లోనే పేదల ఆకలి తీర్చడానికి ప్రభుత్వం అన్న క్యాంటీన్ ద్వారా ఐదు రూపాయలకే భోజనం అందజేస్తున్న గొప్ప ప్రభుత్వం అని గుర్తు చేశారు. నియోజకవర్గంలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చేసి చూపిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అర్జున్ నాయక్ ఎంపీడీవో రామచంద్రరావు, తహసిల్దార్, సువర్ణ మండల స్థాయి వివిధ శాఖల అధికారులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్త శ్యామల కాశిరెడ్డి, మాజీ డిసిఎంఎస్ అధ్యక్షుడు బీరం వెంకటేశ్వర రెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దొడ్డ వెంకట సుబ్బారెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, కనిగిరి నియోజకవర్గ రైతు అధ్యక్షుడు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి గవద కట్ల హరికృష్ణ, జిల్లా ఎస్సీ సెల్ అధికారి ప్రతినిధి సలోమన్ రాజ్, చిలకల వెంకటేశ్వర రెడ్డి, కొండు విజయభాస్కర్ రెడ్డి మీనిగా కాశయ్య, కర్నాటి భాస్కర్ రెడ్డి, చోడవరం మాజీ సర్పంచ్ సానా జైపాల్ రెడ్డి ముక్కు వెంకట శ్రీరాముల రెడ్డి, సర్పంచ్ బొబ్బ రమణారెడ్డి, బొబ్బ తిరుపతిరెడ్డి, కేసరి రమణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలన్నీ పరిష్కరిస్తా: ఎమ్మెల్యే ముత్తుముల



కొమరోలు, మేజర్‌న్యూస్: చిత్తశుద్ధితో క్రమ పద్ధతిలో సమస్యలన్నిటిని పరిష్కరిస్తానని స్థానిక ఎమ్మెల్యే ముత్తములో అశోక రెడ్డి శనివారం కొమరోలు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి స్థానిక ఎంపీడీవో డి నరసయ్య అధ్యక్షత వహించారు. అనంతరం స్థానిక సర్పంచ్ శశికళ మాట్లాడుతూ స్థానిక గ్రామపంచాయతీలో డ్రైనేజీ, ఓహెచ్ఎస్ఆర్ నిర్మాణం, స్మశాన వాటిక మరియు వాటికి ప్రహరీ గోడలు, స్థానికంగా విద్యార్థినిల కోసం డిగ్రీ కాలేజ్ తదితర సమస్యలను పరిష్కరించి స్వగ్రామమైనా కొమరోలు గ్రామపంచాయతీ మరింత అభివృద్ధి చేయాలని కోరారు. అనంతరం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ సమర్థవంతమైన నాయకుడు మంచి పాలన అందిస్తున్న ప్రభుత్వం మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎన్డీఏ ప్రభుత్వమని తెలియజేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మునుపేన్నడు లేనివిధంగా 13376 గ్రామపంచాయతీలో ఒకేరోజు గ్రామసభ నడిపి 4500 కోట్లు నిధులను విడుదల చేసిన ఘనత కూడా కూటమి ప్రభుత్వంకే ఉందని గుర్తు చేశారు. కార్యక్రమంలో తాసిల్దార్ డి.భాగ్యలక్ష్మి, స్థానిక నాయకులు ముత్తుముల సంజీవరెడ్డి, నారాయణ, తిరుమల్ రెడ్డి, ఎంఈఓ వెంకటరత్నం, గ్రామపంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీలు, స్థానిక నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వరద బాధితుల కోసం విరాళాలు



ఉలవపాడు, గుడ్లూరు, మేజర్‌న్యూస్: విజయవాడ వరద బాధితుల కోసం గుడ్లూరు మండలానికి చెందిన తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ముఖ్యనేతలు కలిసికట్టుగా 24,040 రూపాయలు విరాళాన్ని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకు శనివారం అందించారు. మండల బిజెపి అధ్యక్షుడు ఇన్నమూరి సుధాకర్, తన కుమారుడు పుట్టినరోజు సందర్భంగా 1,016 రూపాయలను అందించారు. దాతలకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, జనసేన నాయకులు అన్నంగి చలపతి, మూలగిరి శ్రీనివాసులు, అమిరిశెట్టి మాధవ, భైరవరపు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం వందరోజుల పాలనపై హర్షం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వందరోజుల్లో ఇచ్చిన హామీలను అమలుచేస్తూ సంక్షేమం అభివృద్ధి అందిస్తున్న ప్రభుత్వంపై ఇది మంచిప్రభుత్వం అని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు(వెంగయ్య), ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, పలువురు నాయకులు అన్నారు. శనివారం స్థానిక మండల టిడిపి కార్యాలయంలో వందరోజుల పాలనపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వృద్ధులకు 4వేలు ఇవ్వడం, బకాయిపడిన ధాన్యం కొనుగోలు రైతులకు బకాయిలు చెల్లించడం, ప్రతినెలా ఒకటవతేదిన జీతాలు చెల్లించడం, మెగా డిఎస్సీ కింద ఉపాధ్యాయ పోస్టులు చేపట్టడం, అన్నాక్యాంటీన్లు ప్రారంభించడం, రైతులను నష్టపరిచే విధంగా ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేసి ఆస్తులకు భద్రత కల్పించడం ఉచిత ఇసుక విధానం అమలు తదితర కార్యక్రమాలు చేపట్టి టిడిపి కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వంగా ప్రజల్లో పేరు గాంచినట్లు అంతేకాకుండా ఇటీవల విజయవాడలో వరదబాధితుల కోసం ప్రభుత్వం చేసిన కృషిని ప్రజలు కొనియాడుతున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నట్లు తెలిపి ప్రధానమంత్రి నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రభుత్వాలకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ సమావేశంలో మండల టిడిపి అధ్యక్షుడు బి.వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, క్లస్టర్ ఇంచార్జి యన్.సి.మాలకొండయ్య, నాయకులు తోట శ్రీరాములు, బత్తుల వెంకటాద్రి, పి.శ్రీనివాసులు, ఆర్.వెంకటేశ్వర్లు, బాలకాశయ్య తదితరులు ఉన్నారు.

## డయాగ్నోస్టిక్ టెక్నిక్స్ నిబంధనలు తప్పక పాటించాలి: డాక్టర్ విజయమ్మ



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ విజయమ్మ చీరాల లోని హాస్పిటల్ రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న అపోలో స్పెక్ట్రా హాస్పటల్ ను తనిఖీ చేశారు. తదనంతరము రెన్యువల్ కు దరఖాస్తు చేసుకున్నటువంటి ప్రేమ హార్ట్ స్కాన్ సెంటర్ ను తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి వారు పిసిపి ఎన్ డి టి నిబంధనల ప్రకారము నిర్వహిస్తున్నారా లేదా అని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ మాట్లాడుతూ జిల్లాలో ఎవరైనా రిజిస్ట్రేషన్ లేకుండా స్కాన్ సెంటర్స్ నిర్వహించరాదని అలా ఎవరైనా చేసినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అలాగే ప్రతి రిజిస్టర్ స్కాన్ సెంటర్ పి సి పి ఎన్ డి టి నిబంధనలు తప్పక పాటించాలని ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి తప్పక రెన్యువల్ చేయించుకోవాలని తెలియజేశారు. వీరి వెంట డాక్టర్ బ్రహ్మం, డిప్యూటీ డెమో బి మరియమ్మ తనిఖీ లో పాల్గొన్నారు

## స్వచ్ఛత హి సేవా నిర్వహించిన వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల



బాపట్ల, మేజర్‌న్యూస్: డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల బాపట్ల జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా శనివారం 5వ రోజు కళాశాల దత్తత గ్రామము అయినా కావూరి వారి పాలెం ఊరిలో ప్లాస్టిక్ వ్యర్థాలను ఎరివేశారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ గురించి అసోసియేటె డీన్ డాక్టర్ డి డి స్మిత్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడటం వలన నేల నీరు గాలి కాలుష్యానికి గురవుతుందన్నారు. ఈ సింగల్ యూస్ ప్లాస్టిక్ వలన రాబోయే తరాలు భూతాపం పెరగటం వలన చాలా ఇబ్బందులు పడతారని గ్రామం ప్రజలకు వివరించారు. ఇప్పటినుంచైనా ఈ ప్లాస్టిక్ వాడకం వీలైనంతవరకు తగ్గించాలని విద్యార్థులకు గ్రామ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ ఎన్ఎస్-ఎస్ సమన్వయకర్తలు డాక్టర్ కే లావణ్య, డాక్టర్ డి విజయ్ కుమార్, కళాశాల బోధన సిబ్బంది డాక్టర్ కే కృపావతి, డాక్టర్ ఎన్ అశోక్ కుమార్, పిడి వెంకటేశ్వర్లు రెడ్డి అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## జేమ్స్ హై స్కూల్ లో హిందీ దివస్



బాపట్ల, మేజర్‌న్యూస్: విద్యార్థి దశ నుండే హిందీ భాషను స్వీకరించడానికి యువ మనసులను ప్రేరేపించడానికి హిందీ దివస్ జరుపుకుంటున్నామని తెలిపారు జేమ్స్ స్కూల్ హిందీ అధ్యాపకులు నాగూర్ సాహెబ్, నాగ సుబ్రహ్మణ్యం, అన్నం శ్రీలక్ష్మి. బాపట్ల పట్టణం శృంగారపురం రామాలయం గుడి ఎదురుగా ఉన్న జేమ్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో హిందీ దివస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఒకటో తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థులు హిందీ దినోత్సవం సందర్భంగా ప్రదర్శనశాల ఏర్పాటు చేశారు వీక్షించటానికి వచ్చిన తల్లిదండ్రులు వారి పిల్లల నైపుణ్యత చూసి మంత్రముగ్ధులయ్యారు. విద్యార్థులకు ఇలాంటి ప్రదర్శనలు నిర్వహించటం వలన వారిలోని ప్రతిభను గుర్తించడానికి మంచి అవకాశం అని అన్నారు. ఈ సంద ర్భంగా స్కూలు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

# జోగి రాజా పై చర్యలు తీసుకోవాలి: టీడీపీ నాయకులు



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: చంద్రబాబు నాయుడు శ్రీవారి లడ్డు ప్రసాదాన్ని వివాదం చేసింది ఎందుకు ? ఇందుకే నా అంటూ సామాజిక మధ్యమాలలో విష ప్రచారం చేస్తున్న వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ లీడర్ జోగి రాజా పై తెలు గుదేశం పార్టీ నాయకులు పట్టణ పోలీస్ స్టేషన్ నందు సీఐ ఆర్ అహ్మద్ జానీ కి ఫిర్యాదు చేశారు. జోగి రాజా సామాజిక మద్యమాల్లో పంపిన వ్యాఖ్యలు ఇలా ఉన్నాయి. ఈవీఎం సీఎం అని ప్రజల్లో ఉన్న పేరును తొలగించుకోవడానికేనా ?,అమరావతి రాజధానిగా పనికిరాదు అని ప్రపంచ బ్యాంకు ఇచ్చిన రిపోర్ట్ అంశాన్ని పక్క దోవ పట్టించడానికేనా?, గుడ్లవల్లేరు లో హిడెన్ కెమెరాల వీడియోల అంశాన్ని పక్కదారి పట్టించడానికేనా?, ఇటీవల విజయవాడ, ఏలూరులో సంభవించిన వరదల విషయాన్ని పక్కదారి పట్టించడానికేనా?, సూపర్ సిక్స్ హామీలను అమలు చేయక పోవడం వల్ల ప్రజల్లో ఉన్న తీవ్ర వ్యతిరేకతను పక్కదోవ పట్టించడానికేనా ?,టిడిపి వందరోజుల పాలనలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా వైఫల్యం చెందిన విధానాన్ని పక్కదారి పట్టించడానికేనా?,ఏపీ లో పెరిగిన నిత్యవసర ధరల విషయాన్ని పక్కదారి పట్టించడానికేనా?, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేసే విషయాన్ని పక్కదారి పట్టించడానికేనా? అన్న ధర్మ సందేహాలు వ్యక్తం చేస్తున్న ఎపి ప్రజలు. శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తున్న జోగి రాజా పై కఠిన చర్యలు తీసుకోవాలి అని కోరారు. టీడీపీ పార్టీ పట్టణ అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాసరావు.నిత్యం సోషల్ మీడియాలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని, కూటమి నేతలను ఇష్ట రాజ్యాంగ బూతులు తిడుతూ అభిమానులు రెచ్చగొడుతున్నాడు.గతంలో ప్రతిపక్ష నేతగా ఉన్న నరేంద్ర వర్మపై బూతులతో రెచ్చిపోవటంతో పాటు, దాడులు చేస్తామని హెచ్చరికలు జారీ చేశారు. ఇప్పుడు ప్రభుత్వంలో ఉన్న మేము సమన్వయం పాటిస్తుంటే దాన్ని చేతకానికి తనంగా తీసుకొని రోజు అసత్య ఆరోపణలు చేస్తున్నారు.

# వంద రోజుల్లోనే ప్రజలలో కూటమి ప్రభుత్వం సుస్థిర స్థానం



రేపల్లే, మేజర్‌న్యూస్: వంద రోజులు పరిపాలనలో కూటమి ప్రభుత్వం ప్రజల హృదయాలను గెలిచిందని మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు అన్నారు శనివారం ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని పట్నంలోని నాలుగు ఐదు ఆరు ఏడు వార్డుల సచివాలయ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ సాంబశివరావు మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల 100 రోజుల పాలన గురించి స్వచ్ఛత సేవ కార్యక్రమం విధివిధానాలు విజన్ 2024 లక్ష్యాల గురించి వార్డు ప్రజలకు మున్సిపల్ కమిషనర్ వివరించారు. మొదటి వంద రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల చేత అనిపించుకుంటుందని కూటమి ప్రభుత్వం యొక్క పనితీరును చాలా బాగుందని తెలిపారు. పెన్షన్ అవ్వతాతలకు 4000 రూపాయలు వికలాంగులకు 6000 రూపాయలు లక్షల మందికి ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్ నిర్వహణ చాలా అద్భుతంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో నాల్గవ వార్డ్ ఇంచార్జి రాచాబత్తిన శ్రీనివాసరావు, ఐదవ వార్డ్ ఇంచార్జ్ నీలా కోటేశ్వరరావు, తెలుగు దేశం పార్టీ నాయకులు జీవి నాగేశ్వరరావు, ఎం అంకాలు, వీరాంజనేయులు, పడమట సాంబయ్య, వీరాంజనేయుల, మున్సిపల్ ఆర్ ఐ యార్లగడ ప్రసాద్ జేఏవో శ్రీనివాసరావు సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఈరే మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో దుస్తులు,నిత్యవసరాలు పంపిణీ



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ఇటీవల కురిసినవర్షాలు,వరదల కారణంగా నష్టపోయిన ప్రజలను భట్టిప్రోలు మండలంలోని పెసర్లంక గ్రామంలో 150 కుటుంబాలకు. దుస్తులు, నిత్యవసర సరుకులు ఈరే మినిస్ట్రీస్ సంస్థ డైరెక్టర్ కె.సుధీర్ కుమార్ శనివారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సుధీర్ కుమార్ మాట్లాడుతూ ఇటీవల కొల్లూరు మండల పరిధి లోని తిప్పలకట్ట గ్రామంలో 450 కుటుంబాలకు దుస్తు లు, నిత్యవసర సరుకులను,అదేవిధంగా పెదలంక గ్రామం లో 250 కుటుంబాలకు అందజేశామన్నారు.లంక గ్రామాల్లో ఇప్పటివరకు అనేక సేవా కార్యక్రమాలు.ఇంకా కొన్ని గ్రామాల్లో వరద బాధితులు సహాయం చేయాలనుకున్నామన్నారు.పేద ప్రజల సేవ చేయటంలో ఈరే మినిస్ట్రీస్ ముందంజలో ఉంటుందన్నారు. వరద ముంపు గురైన లంక గ్రామాల్లో మరి కొన్ని కుటుంబాలకు దుస్తులను,సరుకులు పంపి ణీ చేస్తామన్నారు. అంతేకాకుండా తెనాలి,రేపల్లె డివిజన్ పరిధి లోని కొన్ని గ్రామాల్లో మా తల్లిజ్ఞాపకార్థం ఇప్పటివరకు అనేక సేవా కార్యక్రమం చేపట్టామన్నారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ పి.ప్రకాష్,ఈరే మినిస్ట్రీస్ బృందం,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధిలో ప్రథమ స్థానంలో ఉన్న నగరం కళాశాల



నగరం, మేజర్‌న్యూస్: అధ్యాపకులను ప్రోత్సహిస్తూ, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాల కల్పనలో స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల వ్యవస్థాపక కార్యదర్శి, సెక్రటరీ కరస్పాండెంట్ డాక్టర్ నాదెళ్ళ వెంకటకృష్ణారావు చేసిన సేవలు చిరస్మరణీయమని కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్యచౌదరి స్మారకోపన్యాసంలో తెలిపారు. శనివారం కళాశాల వ్యవస్థాపక కార్యదర్శి డాక్టర్ నాదెళ్ళ వెంకటకృష్ణారావు 28వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కళాశాల విద్యాభివృద్ధిలో ప్రథమ స్థానంలో నిలచేందుకు ఆయన చేసిన సేవలే కారణమన్నారు. కళాశాల వైస్ ప్రెసిడెంట్ ఎన్ వికె ప్రసాద్ మాట్లాడుతూ డాక్టర్ కృష్ణారావు దూరదృష్టితో కళాశాల ఏర్పాటుకు చేసిన కృషి మరువరానిదన్నారు. అనంతరం కళాశాల అభివృద్ధిని కాంక్షిస్తూ సేవలందించిన విశ్రాంత అధ్యాపకులు ఎం. పుల్లయ్య, పి. జయశీలరావు, ఐ. వీర బాబు, వై. రాజారాంలను సత్కరించారు. కార్యక్ర మంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి. వెంకటేశ్వ రరావు, ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ, వైస్ ప్రిన్సిపల్ పి. వెంకటనారాయణ, ఇంటర్మీడియెట్ ప్రిన్సిపల్ ఏ. శ్రీని వాస రావు, కార్యాలయ సూపరింటెండెంట్ అమరేష్‌రెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటింటికి ఇది మంచి ప్రభుత్వం: మాడా



కర్లపాలెం, మేజర్ న్యూస్.ఇంటింటికి ఇది మంచి ప్రభుత్వమేనని టీడీపీ నాయకులు మాడా శ్రీనివాసరావు అన్నారు .ప్రజా ప్రభుత్వం ఏర్పడి 100 రోజులైన సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు శాసనసభ్యులు నరేంద్ర వర్మ రాజు సారధ్యంలో నల్లమోతు వారి పాలెం గ్రామంలో మన ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని తెలియజేస్తూ ఈ వంద రోజులు కాలంలో చేసిన పనులు గురించి నాయకులు మాడా శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ ఆశ అశోక చక్రవర్తి, గ్రామ పార్టీ అధ్యక్షులు మునిపల్లి చిన్న, జనసేన నాయకులు గరిగంటి శ్రీనివాసరావు, దొంకేన వెంకట్రామయ్యలు వివరించారు. ఈ కార్యక్రమంలో నర్రావుల వీరబ్రహ్మయ్య ,నర్రావుల పున్నయ్య ,బీసాబత్తుని గోపి,డిపిఓ రవికుమార్, ఎంపీడీవో ఏలీషా బాబు, ఏపీఎం శ్రీనివాసరెడ్డి,సెక్రటరీ శ్రీనివాసరావు, ఏ పి ఓ తదితరులు పాల్గొన్నారు.

## క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ

బాపట్ల, మేజర్‌న్యూస్: స్వర్ణాంధ్ర 2047 విజన్ బాపట్ల కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర 2047 కరపత్రాలు, గోడపత్రాలలో ప్రచు రించిన క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా ప్రజలెవరైనా తమ అభిప్రాయా లను తెలియపరచవచ్చని కలెక్టర్ అన్నా రు. 2047 సంవత్సరం నాటికి భారత దేశానికి స్వాతంత్రం వచ్చి నూరేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంలో స్వర్ణాంధ్ర వైపు అడుగులు వేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కొరకు చేపట్టే అభి వృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో భాగస్వా ములు కావాలన్నారు.ప్రజలు నేరుగా తమ అభిప్రాయాలు, విలువైన సూచనలు, సలహాలు ఇవ్వడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి గొప్ప అవకాశం కల్పించారన్నారు. భవిష్యత్తులో ప్రజలు సుఖసంతోషాలు, సౌభాగ్యాలతో ఎదగడానికి రూపొందించే ప్రణాళికలో ప్రజలు తమ విలువైన సూచనలు, సలహాలు ఇవ్వాల ని కోరారు. క్యూఆర్ కోడ్ ద్వారా తమ సెల్ ఫోన్లలోనే అభిప్రాయాలను తెలియ పరచవచ్చన్నారు. ప్రభుత్వ కార్యాల యాల వద్ద సిద్ధంగా ఉంచిన దరఖా స్తులు తీసుకుని లిఖిత పూర్వకంగా ఇవ్వ వచ్చని తెలిపారు. ప్రజలంతా ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



# అంగన్వాడీ సెంటర్‌లో పౌష్టికాహార మహోత్సవాలు

కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు మండల పరిధిలోని కోటిపల్లి 2అంగన్వాడి సెంటర్లో శనివారం పౌష్టికాహార మహోత్సవాల కార్యక్రమంలో భాగంగా పౌష్టి కాహార ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ దోనేపూడి సెక్టర్ సూపర్వైజర్ నాగరాజు కుమారి మాట్లాడుతూ గర్భిణీలకు తక్కువ ఖర్చుతో పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలి ఆమె తెలియ చేశారు.

## సంపూర్ణ పౌష్టికాహారం భవితకు పునాది

### రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి



అద్దంకి, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం మరియు జాతీయ బాలల హక్కుల కమీషన్ ఆదేశాలను అనుసరించి పౌష్టికాహార మాసోత్సవాలు సెప్టెంబర్ 1 నుండి 30 వరకు దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో శనివారం పట్టణంలో శ్రీనివాస ఫంక్షన్ హాల్ నందు మహిళా అభివృద్ధి శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సీడీపీఓ ఎ.కృష్ణకుమారి అధ్యక్షతన పౌష్టికాహార మాసోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యులు బత్తుల పద్మావతి ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ 2018వ సంవత్సరంలో రాజస్థాన్‌లో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారని, అప్పటి నుండి ఇప్పటి వరకు ప్రతి సంవత్సరము సెప్టెంబర్ 1 నుండి 30 వరకు జరుపుకుంటున్న పౌష్టికాహార మాసోత్సవాలు పిల్లల ఎదుగుదలకు ఎంతో దోహదం చేస్తుందన్నారు. అంగన్వాడి కార్యకర్తలు స్వయంగా తయారుచేసిన వివిధ రకాల వంటకాలను, రంగోలి కురగాయలతో ప్రదర్శించిన విధానం ప్రత్యేక ఆకర్షణగా నిలిసింది. అన్నప్రాశనం,శ్రీమంతాలు, అక్షరాభ్యాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమ అనంతరం స్థానిక భవిత కేంద్రం తనిఖీ చేసి పిల్లల రక్షణకు తగు చూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి డి.గంగాధర్, డిసిపియు ఎన్. వీరాంజనేయులు, మున్సిపల్ కమిషనర్ ఎం.సత్యనారాయణ, ఆర్ఐ.శంకర్, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## 'ఇది మంచి ప్రభుత్వం'



బల్లికురవ మేజర్‌న్యూస్: విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాల మేరకు బల్లికురవ మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ పందిరి అంజిబాబు ఆధ్వర్యంలో శనివారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ పందిరి అంజిబాబు సచివాలయం సిబ్బందితో కలిసి ప్రతి ఇంటికి తిరుగుతూ ఈ వంద రోజుల్లో మన ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరిస్తూ కరపత్రాలు, స్టిక్కర్లను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొంటున్నారు.

**ముప్పలపాడులో...**



మండల పరిధిలోని చిన్న ముప్పలపాడు గ్రామ పంచాయతీలో శనివారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వందరోజుల పాలనలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తు ప్రతి ఇంటికి ఇది మంచి ప్రభుత్వం పోస్టర్స్ అంటించి వంద రోజుల్లో ప్రభుత్వం చేసిన కార్యక్రమాల కరపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు దిరిశనం హనుమారెడ్డి, అర్టికల్చర్ అధికారిణి దేవి రెడ్డి శారద, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమానికి నిత్యావసరసరకులు వితరణ

అద్దంకి మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో సింగరకొండ శ్రీరామ వృద్ధుల ఆశ్రమమునకు పసుపులేటి భాను ప్రకాష్ పుట్టినరోజు సందర్భంగా వాళ్ళ తాతయ్య రొటేరియన్, విశ్రాంత టెలీకామ్ ఏ ఈ పసుపులేటి ఆంజనేయులు సౌజన్యంతో నిత్యవసర సరుకులు శనివారం అందచేశారు.

ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, కార్యదర్శి చుండూరి మురళీ సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, సందిరెడ్డి శ్రీనివాసరావు, పసుపులేటి ఆంజనేయులు, రావూరి రంగయ్య, ఆశ్రమంలోని వృద్ధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, పుట్టినరోజు వృద్ధుల ఆశ్రమంలో జరుపుకోవడం అభినందించదగిన విషయమని పేర్కొన్నారు. బర్త్ డే కేక్ కట్ చేసి భాను ప్రకాష్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం దాత ఆంజనేయులు నీ రోటరీ సభ్యులు ఆశ్రమ నిర్వాహకులు సత్కరించారు.

## ఎరువుల షాపుల తనిఖీ



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలో గల 4ఎరువుల షాపులను బాపట్ల జిల్లా కలెక్టర్ యొక్క ఆదేశాల మేరకు విజిట్ చేయడం జరిగినది. ఈ షాపుల యందు ప్రస్తుతం అందుబాటులో యూరియా 20 టన్నులు, డిఏపి 30 టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 70 టన్నులు అందుబాటులో వేటపాలెం మండల రైతుల కోసం గలవు. ఎవరైనా డీలరు కృత్రిమ ఎరువుల కొరత సృష్టించి ఎంఆర్‌పి ధరల కంటే ఎక్కువ అమ్మితే వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకొనబడునని, వారి లైసెన్సును సస్పెండ్ చేయడం జరుగుతుందని తెలియజేయడం జరిగినది. రైతు సోదరులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని వారికి కావలసినటువంటి ఎరువులను కొనుక్కొని పొలంలో వినియోగించుకొనవలెను అని వేటపాలెం మండల వ్యవసాయ అధికారి ఐ.కాశీ విశ్వనాథ్ శనివారం తెలియజేశారు. రైతు సోదరులకు ఎటువంటి సమస్య ఉన్న వ్యవసాయ అధికారి వారికి ఫోన్ చేసి తెలియపరచాలని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో వేటపాలెం మండల డీలర్స్ అయిన శ్రీ రాఘవేంద్ర ట్రేడర్స్, శ్రీ లక్ష్మి శ్రీనివాస ట్రేడర్స్, గోవర్ధన ఫెర్టిలైజర్స్, యేషువ ఎంటర్ప్రైజెస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## చేతులు పరిశుభ్రత అందరి బాధ్యత: ఎంపీడీవో



అద్దంకి మేజర్‌న్యూస్: మండలంలోని బొమ్మనంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సిహెచ్.వి.శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో హ్యాండ్ వాషింగ్ డే కార్యక్రమం శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో దేవసేన కుమారి హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులందరూ ప్రతిరోజూ చక్కగా చేతులు శుభ్రపరుచుకోవాలనీ, అలా శుభ్రపరుచుకోవడం ద్వారా ఎటువంటి జబ్బులు రాకుండా వుంటామని తెలిపారు. మీరే కాకుండా ఇంట్లో తల్లిదండ్రులకు, పెద్దలకు కూడా మనం నేర్పించాలని అప్పుడే కుటుంబం, తద్వారా గ్రామం అంతా ఆరోగ్యంగా వుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, ఆశావర్కర్లు, సచివాలయం సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులతో హ్యాండ్ వాషింగ్ చేయించారు.


## మండల స్థాయి అథ్లెటిక్స్ క్రీడా పోటీలు ప్రారంభం



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామంలో గల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి అథ్లెటిక్స్ పోటీలను మండల కోఆర్డినేటర్ చల్లా నాయుడు, ప్రధానోపాధ్యాయులు సుధాకర్ బాబు వారిచే నిర్వహించటం జరుగుతుంది. ఈ కార్యక్రమంను ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, సర్పంచ్ పల్లెపోగు వరాలు, ఎస్‌యంసి చైర్మన్ రాజారామ్ రెడ్డి, రిబ్బన్ కట్ చేసి పోటీలను ప్రారంభించారు. ఖోఖో, లాంగ్ జంప్, వాలీబాల్, చెస్ వంటి వాటిలో గెలుపొందిన విద్యార్థులు నియోజకవర్గ స్థాయిలో ఎన్నిక అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాపాయిపాలెంలో మెడికల్ క్యాంప్

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని పాపాయిపాలెం గ్రామంలో నిర్వహించే మెగా మెడికల్ క్యాంపును చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాపాయి పాలెం ప్రజలందరూ ఈ మెడికల్ క్యాంపుని సద్వినియోగం చేసుకోవాలని, మందులు కొనడానికి అధిక మొత్తంలో డబ్బు వెచ్చించాల్సిన ఈతరుణంలో మీచేరువలో మెడికల్ క్యాంపు నిర్వహించిన బిగ్ యాజమాన్యాన్ని, డాక్టర్లకు ఈసందర్భంగా అభినందనలు తెలుపుతున్నానన్నారు.



## స్వచ్ఛ సాగర్- సురక్షిత్ సాగర్‌లో ఎమ్మెల్యే



వేటపాలెం, మేజర్‌న్యూస్: మత్స్యకార సంక్షేమ సమితి ఆధ్వర్యంలో పొట్టి సుబ్బయ్యపాలెంలో 'స్వచ్ఛసాగర్ - సురక్షిత్‌సాగర్' కార్యక్రమంలో పాల్గొన్న చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య 'అంతర్జాతీయ తీర పరిశుభ్రత దినోత్సవం' తీరప్రాంతంలో స్వచ్ఛ సాగర్ - సురక్షిత్ సాగర్ అనే స్వచ్ఛతా ప్రచారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాసముద్రాల అపారమైన సంభావ్యత ఉన్నప్పటికీ, మన మనుగడకు ఆరోగ్యకరమైన సముద్రం అవసరమనే వాస్తవాన్ని ప్రజలు తరచుగా మరచిపోతారు. అవి భవిష్యత్తుకు ఆహార వనరుగా పని చేస్తాయి. పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడంలో కూడా సహాయపడతాయి. బీచ్‌లను సందర్శించే వ్యక్తులు సముద్రాల ప్రశాంతతను కాపాడటంలో చాలా అరుదుగా శ్రద్ధ చూపుతారు. వారు వ్యర్థాలను, ముఖ్యంగా ప్లాస్టిక్‌లను సముద్రాలలో పారవేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు దామచర్ల ఆంజనేయులు వర్ధంతి

కొండేపి, మేజర్‌న్యూస్: నేడు టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెం గ్రామంలో జరుగు మాజీ మంత్రి కీర్తిశేషులు దామచర్ల ఆంజనేయులు వర్ధంతి కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర టిడిపి నాయకులు దామచర్ల ఆంజనేయులు ముద్దుల మనవడు దామచర్ల సత్య తెలియజేశారు. ఈ వర్ధంతి సందర్భంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగకల్పనలో భాగంగా నాయుడుపాలెంలో మెగా జాబ్ మేళా కార్యక్రమంలో నిర్వహించనున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఉచిత వైద్యశిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం దామచర్ల ఆంజనేయులు సమస్మరణ సభ నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అనగాని సత్యప్రసాద్, బిసి జనార్దన్ రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, లావు శ్రీకృష్ణదేవరాయలు, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల ఆంజనేయులు మనవడు దామచర్ల జనార్ధన్, ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ, ఉమ్మడి ప్రకాశం జిల్లా శాసనసభ్యులు, మాజీ శాసనసభ్యులు తదితరులు పాల్గొనడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కొండేపి నియోజకవర్గంలోని దామచర్ల అభిమానులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన తెలియజేశారు.

## గ్రంథాలయంలో గురజాడ జయంతి వేడుకలు

సంతమాగులూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సంతమాగులూరు శాఖ గ్రంథాలయంలో శనివారం గురజాడ అప్పారావు జయంతి వేడుకలను గ్రంథపాలకులు భాస్కర్‌రెడ్డి గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులు అని చాటిచ్చిన గురజాడ సంఘసంస్కర్తగా ఆనాటి సమాజంలో ఉన్న సతి సహగమును కన్యాశుల్కం వంటి మూఢాచారాలను వ్యతిరేకించి సమాజం కోసం పాటుపడాలని గ్రంథపాలకులు భాస్కర్ రెడ్డి అన్నారు.

## పరిసరాల పరిశుభ్రతపై అవగాహన




తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కలుజువ్వాలపాడు గ్రామంలో స్వచ్ఛతః కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం ర్యాలీ నిర్వహించారు. ప్రతి పంచాయతీలో పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తా చెదారాలను డంపింగ్ యార్డ్‌కు తరలించేందుకు పారిశుధ్య కార్మికులు రిక్షాబండ్లతో వీధిలో వస్తారని ఎక్కడ పడితే అక్కడ వేయకుండా మన గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కాలంగి శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు చిలకపాటి సత్యనారాయణ, నెహ్రూ యువ కేంద్రం మండల కోఆర్డినేటర్ పిన్నెబోయిన వెంకటకాశయ్య, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ప్రజాదర్బార్‌లో సిఎంతో కలిసి అర్జీలు స్వీకరించిన నూకసాని

ఒంగోలు, మేజర్‌న్యూస్: మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి ప్రకాశం జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ జెడ్పీ ఛైర్మన్ డా.నూకసాని బాలాజీ, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్‌లు కో ఆర్డినేటర్లుగా వ్యవహరించారు. ప్రజాధర్బార్ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలసి మంగళగిరి రాష్టతెలుగుదేశంపార్టీ కార్యాలయానికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు వద్ద నుండి పెద్దఎత్తున అర్జీలను స్వీకరించిన ప్రకాశంజిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ జెడ్పీ ఛైర్మన్ డా.నూకసాని బాలాజీ, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్, ఎమ్మెల్సీ పర్చూరి అశోక్‌బాబులు ఉన్నారు.

## ముగిసిన మండల స్థాయి ఎస్‌జిఎఫ్ పోటీలు



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండలస్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడలు ముగిసినట్లు ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీదేవి తెలిపారు. గత రెండు రోజులుగా జాయిన్ విద్యార్థులకు నిర్వహించిన అథ్లెటిక్ ఖో ఖో,కబడి ,త్రో బాల్‌ల క్రీడలకు విద్యార్థులను ఎంపిక చేసి నియోజకవర్గ స్థాయికి పంపు తున్నామన్నారు. అండర్ 14 అండర్ 17ల విభాగాలకు సంబంధించి నాలుగు జట్లను ఎంపిక చేసి పంపడం జరిగింది అన్నారు. నియోజకవర్గ స్థాయిలో ఎంపికకు మన పాఠశాల తరపున విద్యార్థులు ఎంపిక కు కృషి చేయాలని పీడీ లను కోరారు. అందులో భాగంగా ఎస్‌ఎంసి చైర్మన్ వంశీ కృష్ణారెడ్డి తిది భోజన్ కార్యక్రమం క్రింద క్రీడల్లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా చికెన్ కర్రీ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ హరిబాబు జీవశాస్త్ర ఆంగ్ల ఉపాధ్యాయులు ధనలక్ష్మి, శరత్ చంద్ర, ఫిజికల్ డైరెక్టర్ భాను ప్రతాప్ ఈతముక్కల, అల్లూరు, ఆలూరు, గమళ్ళ పాలెం, కేజీబీవీ, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపి మోడల్ స్కూల్ విద్యార్థినీకి అస్వస్థత

చీరాల, మేజర్‌న్యూస్: మండలంలోని బుర్లవారి పాలెం పంచాయితి పరిధిలోని ఏపి మోడల్ స్కూల్లో శనివారం ఓ ఇంటర్ విద్యార్థిని అస్వస్థతకు గురైంది. గత రెండు రోజులుగా ఆమె అనారోగ్య సమస్యతో బాధపడుతున్నట్లు సమాచారం. అయితే స్కూల్ సిబ్బంది ఆమెకు స్వల్ప చికిత్స అందించినప్పటికి ప్రయోజనం లేదు. దీంతో శనివారం స్కూల్లో పడిపోవడంతో చీరాల ఏరియా వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. అలాగే విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు కూడా హాస్పిటల్ వద్దకు చేరుకుని సపర్యలు చేశారు.

# 28న 'మన ఇల్లు-మన గౌరవం' కార్యక్రమానికి శ్రీకారం

**జిల్లాలో మంజూరైన గృహాలన్ని పూర్తి చేయడమే లక్ష్యంగా పని చేయాలి**

**వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం**






ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో మంజూరైన గృహాలన్నిటినీ పూర్తి చేయడానికి మన ఇల్లు-మన గౌరవం పేరుతో ప్రభుత్వం ఈనెల 28న ప్రత్యేక గృహ నిర్మాణ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్‌తో కలసి వీడియో కాన్ఫెరెన్స్ ద్వారా ఆర్డిఒలు, మండల ప్రత్యేక అధికారులు, మునిసిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, హౌసింగ్ ఈఈ, డిఈ, ఎఈలతో సమావేశమై ప్రధాన మంత్రి ఆవాస్ యోజనా పథకం క్రింద జిల్లాకు కేటాయించబడిన గృహ నిర్మాణాల పురోగతిపై మున్సిపాలిటీలు, మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రధానమంత్రి ఆవాస్ యోజనా పథకం 1.0 క్రింద మంజూరైన ఇళ్ళలో అసంపూర్ణంగా ఉన్న ఇళ్ల నిర్మాణాల పూర్తికి ఈ నెల 28న మన ఇల్లు-మన గౌరవం పేరిట కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు ఇందుకు సంబందిత అధికారులందరూ సన్నద్ధం కావాలన్నారు. ఈ గృహ నిర్మాణాలన్నీ 2025 మార్చి నాటికి పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. వందరోజుల లక్ష్యం కింద జిల్లాకు 3,044 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని లక్ష్యంగా కేటాయించగా, ఇప్పటివరకు 345 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన 2,699 ఇళ్ళను త్వరితగతిన పూర్తి చేసేలా ఈనెల 24 లేదా 25వ తేదీన మండల స్థాయిలో, ఈ నెల 26 న గ్రామ స్థాయిలో సమావేశాలు నిర్వహించి నిర్మాణాలను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారులను, హౌసింగ్ అధికారులను, ఎంపిడిఓలను, తహసిల్దార్లను ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు మండల స్థాయిలో సంబంధిత శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ ప్రతి ఇంటి నిర్మాణాన్ని పరిశీలించాలని, లబ్ధిదారులతో మాట్లాడాలని ఇళ్లతోపాటు మరుగు దొడ్లను కూడా గ్రౌండ్ చేసి నిర్మాణం చేపట్టాలన్నారు. ప్రతి ఇంటి నిర్మాణం పూర్తి కి ఉపాది హామీ పథకం కింద 90 రోజులు పని దినాలను కేటాయించడం జరిగిందని దీన్ని వినియోగించుకొని ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రతి వారం గృహ నిర్మాణాల పురోగతిపై సమీక్షించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సిఈఓ మాధురి, డిపిఓ ఉషారాణి, డిఆర్డిఏ, మెప్మా పిడిలు వసుంధర, రవి కుమార్, మైన్స్ డిడి జగన్నాధ రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస రావు, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి అంజల, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.





# ఒంగోలుకు హైకోర్టు న్యాయమూర్తి యన్.వెంకటేశ్వర్లు


**మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా జడ్జీ భారతి, కలెక్టర్ అన్సారియా, ఎస్పీ దామోదర్**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలుకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, ప్రకాశం జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి యన్. వెంకటేశ్వర్లుని శనివారం ఎన్.ఎస్.పీ. గెస్ట్‌హౌస్‌లో ప్రకాశం జిల్లా ప్రిన్సిపుల్ జడ్జి ఏ. భారతి, జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, ఎస్పీ ఏ.ఆర్. దామోదర్, ఒంగోలు ఆర్డిఓ సుబ్బారెడ్డి, ఒంగోలు డి.ఎస్.పి. ఆర్.శ్రీనివాసరావు, ఇతర అధికారులు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగిశెట్టి మోహన్ దాస్, పలువురు



సీనియర్ న్యాయవాదులు మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లాలోని వివిధ తరహా పెండింగ్ కేసులు, వాటి సత్వర పరిష్కా రానికి తీసుకుంటున్న చర్యలపై ప్రిన్సిపుల్ జడ్జి, కలెక్టర్, ఎస్పీలతో జస్టిస్ ఎన్.వెంకటేశ్వర్లు చర్చించారు.

# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం:గొట్టిపాటి లక్ష్మి




దొనకొండ, మేజర్‌న్యూస్: ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని మంగినిపూడి గ్రామంలో దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆమె భర్త కడియాల లలిత్‌సాగర్ ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు తీరు ప్రజల కోసం ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను వివరిస్తూ వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2024 జూన్ 12న నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి సెప్టెంబర్ 20వ తేదీకి 100 రోజులైంది. రాష్ట్ర ఖజానాను జగన్ రెడ్డి దివాళా తీయించినా 100 రోజుల్లోనే 100కు పైగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేశారు ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లు ఒకేసారి రూ.1,000 పెంచి 1వ తేదీనే ఇళ్ల వద్ద రూ. 4 వేలు ఇవ్వడం జరుగుతుంది బకాయిలు రూ.3వేలు కూడా కలిపి రూ. 7వేలు పెన్షన్ ను 64లక్షల మందికి పైగా ఇవ్వడం దేశ చరిత్రలో తొలిసారి నిరుద్యోగ యువతకు 16,437 ఉపాధ్యాయ నియామకాలకు మెగా డీఎస్సీకి చర్యలు తీసుకున్నారు జగన్ ఐదేళ్ల పాలనలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించకుండా యువతకు ద్రోహం చేశారు పేదవారి ఆకలి తీర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 100పైగా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి పేదల పెన్నిధి అయ్యారు అలాగే ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేసి ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించారు. డిప్యూటీ సీయం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఆగస్టు 23న స్వర్ణ గ్రామ పంచాయతీ పేరిట రాష్ట్ర వ్యాప్తంగా 13,326 పంచాయతీల్లో ఒకేరోజు గ్రామసభలు నిర్వహించారు.కోట్ల విలువైన ఉపాధి హామీ పనులకు తీర్మానాలు చేశారు. ఒకేరోజు సభలు నిర్వహించడం అతిపెద్ద గ్రామ పాలనగా గుర్తిస్తూ వరల్డ్ రికార్డ్ యూనియన్ తమ రికార్డుల్లో నమోదు చేసింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా



చంద్రబాబునాయుడు ప్రజల పక్షపాతి ప్రజల కోసం నిరంతర శ్రమిస్తూ ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వసంతరావు నాయక్ ఈఓఆర్‌డి ప్రసాద్ పంచాయతీ కార్యదర్శులు, మండల పార్టీ అధ్యక్షులు నాగులపాటి శివ కోటేశ్వరరావు, గ్రామ టిడిపి నాయకులు రాచగొర్ల వెంకటయ్య, టిడిపి బిజెపి జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ బహుకరణ



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని పందిళ్ళ పల్లి జిల్లా పరిషత్ 1993- 94 సంవత్సరంలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థి, పందిళ్ళపల్లి వాసి కోలా మోహన్ రావు స్థానిక హైస్కూల్లో చదువుతున్న 30 మంది బాల బాలికలకు స్పోర్ట్స్ యూనిఫామ్ శనివారం బహుకరించడం జరిగింది. ఉద్యోగరీత్యా తమిళనాడు లోని సిరిపురంలో ఉంటున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎం.శేఖర్ రావు మాట్లాడుతూ మోహన్ రావు విద్యార్థుల ఉన్నతికోసం బహుకరించిన ఈ దుస్తులను ధరించి విద్యార్థులు ఆడాళ్ళలో మంచి ప్రావీణ్యం చూపి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భవానీ దేవి, శివశంకర్ ఫిజికల్ డైరెక్టర్స్ కే.నాగేశ్వరరావు, టి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలు, రోడ్డు ప్రమదాలపై అవగాహన



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని హనుమంతునిపాడు గ్రామంలో నూతన ఎస్సై కె.మాధవ రావు సందర్శించి గ్రామస్థులతో సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, ఆస్తి నేరాల గురించి అవగాహనా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పేకాట కోడి పందేలు జరుగుతుంటే తగిన సమాచారం అందజేయాలని వారి సమాచారాన్ని గోప్యంగా ఉంచుతా మని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చింతాయపాలెంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం చింతాయపాలెం గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలను శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని వీధులలో దోమల నివారణకు ఫాగింగ్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పీతా శ్రీనివాసరావు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం పట్ల మక్కువ పెంచుకోవాలి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల పరిషత్ కార్యాలయంలో పోషకాహార మాసోత్సవములు పల్లెకోన సెక్టార్ సూపర్వైజర్ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ లలిత కుమారి పాల్గొన్నారు.ఎంపీపీ మాట్లాడుతూ చిన్నారులకు ఇవ్వవలసిన పోషక ఆహారము అదేవిధంగా గర్భిణీలకు, బాలింతలకు ఇవ్వవలసిన పౌష్టిక ఆహారము గురించి మాట్లాడారు. అదేవిధంగా రక్తహీనత తగ్గించేందుకు ఆకుకూరలు, బీట్రూట్, క్యారెట్లతో పాటు బెల్లం తీసుకోవాలని సూచించారు.బాలామృతంతో కేకులు తయారు చేసి,వాటి ద్వారా మంచి ఆరోగ్యాన్ని పెంపొందించుకునే విధంగా అంగన్వాడీ కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పల్లెకోన సెక్టార్ అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకే పల్లెనిద్ర: అడిషనల్ ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు శుక్రవారం రాత్రి జిల్లా పోలీస్ అధికారులు పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీస్ అధికారులు వారి పరిధిలోని గ్రామాలలో రాత్రి బస చేసి గ్రామంలోని ప్రజలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. గ్రామంలోని సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాలు గురించి, సైబర్ నేరాలు జరుగుతున్న విధానం గురించి, వాటి బారిన పడకుండా ప్రజలు ఏ విధంగా అప్రమత్తంగా వ్యవహరించాలో అవగాహన కల్పించారు. అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని స్వావర్టుపురం గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించినారు.గ్రామ ప్రజల తో ప్రత్యేకంగా సమావేశమై స్థానికంగా జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలు, వివాదాలు, నేరాలు, స్థాని కంగా ఉన్న సమస్యల గురించిన సమాచారం అడిగి తెలుసుకున్నారు. గంజాయి, అక్రమమద్యం రవాణా, క్రయవిక్రయాలకు పాల్పడితే నూతన చట్టాల ప్రకారం పోలీస్ శాఖ తీసుకునే చర్యలు గురించి, ప్రస్తుత సమా జంలో జరుగుతున్న సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అసాంఘిక చట్టవ్య తిరేక కార్యకలాపాల గురించిన సమాచారం తెలిస్తే స్థానిక పోలీస్ అధికారులకు (లేదా) డయల్ 100, 112 నంబ ర్లకు కాల్ చేసి సమాచారం అందించాలని, సమా చా రం అందించిన వారి వివరాలు గోప్యం గా వుంచ బడతాయని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్ర ́మంలో అడిషనల్ ఎస్పీ తో పాటు అడ్మిన్ ఆర్.ఐ మౌలుద్దీన్, వెదుళ్ళపల్లి ఎస్సై జనార్ధన్ పోలీస్ సిబ్బంది పాల్గున్నారు.

## ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలి




భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: అధిక వర్షాల కారణంగా నష్టపోయిన వరి పంట రైతులు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని బాపట్ల వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్త డాక్టర్ కృష్ణవేణి తెలిపారు.జిల్లా వ్యవసాయ కేంద్రం రైతు శిక్షణా కేంద్రం ఆర్కే వీవై రాఫ్తార్ సౌజన్యంతో బాపట్ల శాస్త్రవేత్తలు శనివారం మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని అద్దేపల్లి గ్రామంలో క్షేత్రప్రదర్శన గావించారు. అనంతరం అద్దేపల్లి రైతు సేవా కేంద్రం లో రైతులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఏ డి ఏ హక్తర్ హుస్సేన్ మాట్లాడుతూ వరి సాగు చేసే రైతులు మెలకువలు పాటించి ఎరువుల వాడకం సమగ్ర సస్యరక్షణ పై వివరించారు,బాపట్ల విజయనిర్మల ఏరువాక కేంద్రం సైంటిస్ట్ డి. మరళీధర్,వరి వ్యవసాయ పరిశోధనా స్థానం డాక్టర్.కృష్ణవేణి.డి ఆర్ సి బాపట్ల ఏ డి ఏ అక్తర్ హుస్సేన్,రేపల్లె ఏ డి విజయ్ బాబు,భట్టిప్రోలు మండల వ్యవసాయాధికారి జి.మీరయ్య పాల్గొనటం జరిగినది. అదక వర్షాల వల్ల వరి పంట నష్ట పోయిన రైతులకు,తక్కువ కాలపరిమితి వరి వంగడాలను వేసుకోవలెనని తెలిపారు.ఎన్ ఎల్ ఆర్-34499 ఎం టి యు రకాలు మరియు రెండవ పంటగ మినుము,పెసర సాగు చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని ఎన్.గొల్లపల్లి గ్రామంలో విద్యుత్ షాక్‌కు గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం జరిగింది. ఎన్.గొల్లపల్లి గ్రామానికి చెందిన దాసరి మాలకొండయ్య (44) గొర్రెల దొడ్డి వద్ద పని ముగించుకుని ఇంటికి వచ్చే క్రమంలో గ్రామ సచివాలయం సమీపంలో ఉన్న బోరు మోటర్ వద్దకు వెళ్లి కాళ్లు చేతులు కడుకుందామని బోర్ మోటర్ ఆన్ చేయగా నీళ్లు రాలేదు. బోర్ మోటార్‌కు సప్లై వచ్చే సర్వీస్ వైరు తెగిపడి ఉండడాన్ని గమనించి కటింగ్ ప్లేయర్‌తో జాయింట్ చేసే క్రమంలో విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎస్సై టి.శ్రీరామ్ సంఘటనా స్థలాన్ని సందర్శించి ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. మృతుని కుమారుడు దాసరి మహేంద్ర ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడుకి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

## తిరుమల తిరుపతి లడ్డు తయారిపై సి.బి.ఐ. విచారణ జరిపించాలి



రేపల్లే, మేజర్‌న్యూస్: గత కొంతకాలంగా తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో లడ్డు ప్రసాదం తయారీలో వాడే నెయ్యి నూనెలలో పంది, గేదెల కొవ్వు కల్తీ జరిగిందని దీనితో దేశవ్యాప్తంగా హిందువుల మనోభావాలు దెబ్బతింటున్నాయని తిరుమల పవిత్రతను కాపాడాలని పట్టణ బిజెపి అధ్యక్షుడు అన్నం సాయి వరప్ర సాద్, బిజెపి నాయకులు పిన్ని సాంబశివరావు, రామాం జనే యులు శర్మ లు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం వారు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం లో జరిగిన అవినీతి అక్రమాలపై సిబిఐ చేత విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. అంతేకా కుండా టీటీడీ దేవస్థానంపై రాజకీయ నాయకుల జోక్యం, ఈ అవకతవకలకు ప్రధాన కారణమని వారు ఈ సంద ర్భంగా అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం లోని రూము లు, దర్శన టికెట్లులలో అవకతవకలు జరిగాయని, ఇటీ వల వార్తలు బయటికి వచ్చాయని, అందువలన తిరు మల తిరుపతి దేవస్థానం అన్ని విభాగాలపైన సిబిఐ చేత విచారణ జరిపితే అవినీతి అక్రమాలు బయటకు వస్తాయని వారు ఆరోపించారు. నిజాలను వెలికి తీసే సెంట్రల్ బ్యూరో ఇన్వె స్టిగేషన్ (సిబిఐ) రంగంలోనికి దిగితేనే ఈ అవినీతి ఆరోప ణలకు ఫుల్ స్టాప్ పడుతుందని బిజెపి నాయకులు వెల్లడిం చారు.

## గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు ఎంవిఎస్ పార్వతి అన్నారు. మండలంలోని నల్లారెడ్డిపల్లి అంగన్వాడి కేంద్రంలో శనివారం పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు. అంగన్వాడి కేంద్రంలో వివిధ పోషక పదార్థాలను లోగో రూపంలో ప్రదర్శించి, వాటి ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. కేంద్రంలో ఇచ్చే పదార్థాలతోపాటు చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు తీసుకోవడం వలన తల్లులు, గర్భిణీలు, పిల్లలు రక్తహీనతకు గురికాకుండా ఉంటారన్నారు. చిరుధాన్యాలతో వివిధ రకాల వంటలను అంగన్వాడీ కార్యకర్తలు తయారు చేసి చూపించి, వారికి తినిపించడం జరిగింది. సాంప్రదాయ ఆహారాలు, మిల్లెట్ ఆధారిత వంటకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కార్యకర్తలు ఐ.రాజ్యలక్ష్మి, ఏ.శిరీష, హెల్పర్ నారాయణమ్మ ,గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఐదవ రోజు స్వభావ స్వచ్ఛత సంస్కార స్వచ్ఛత సేవా కార్యక్రమం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం, డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో స్వచ్ఛత సంస్కార స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా శనివారం నాడు స్థానిక కలెక్టర్ కార్యాలయం సమీపంలోని ఉద్యానవనంలో ఐదవ రోజు సేవా కార్యక్ర మాన్ని నిర్వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల చే గత రెండు రోజులుగా ఉద్యానవనంలో శుభ్రం చెయ్యగా మిగిలిన భాగాన్ని శనివారం శుభ్రపరచడం జరిగింది. ఎన్ఎ స్ఎస్ వాలంటీర్లు ప్లాస్టిక్ పదార్థాలను, చెత్తను సేకరించి పెరిగిన గడ్డి మొక్కలు, ముళ్ళ పొదలను తొలగించి ఉద్యానవనాన్ని సంపూర్ణంగా శుభ్రపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొనిన విద్యార్థిని విద్యార్థులకు సమాజ సేవ పట్ల ఉన్న ఉత్సాహానికి కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం నుండి అభినందిస్తూ సుగంధ రసాన్ని ఏర్పాటు చేశారు. కళాశాల ఎన్ఎస్-ఎస్ అధికారులు డాక్టర్ విమల బీర, డాక్టర్ బ్లెస్సి సాగర్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలా వ్యాయామ ఉపాధ్యాయులు డాక్టర్ ఫణీంద్ర కుమార్, రమాదేవి, కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమం కోసం ఎన్డీఏ కూటమి కృషి



కనిగిరి, మేజర్‌న్యూస్: పేదల సంక్షేమం కోసం ఎన్డీఏ కూటమి నిరంతరం కృషి చేస్తుందని పట్టణ టీడీపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి, పార్లమెంట్ అధికార ప్రతినిధి తమ్మనేని వెంకటరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని 1వ వార్డు ఇందిర కాలనీలో మున్సిపల్ కమీషనర్ డానియెల్ జోసఫ్ అధ్యక్షతన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించడంతోపాటు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. సామాజిక వృద్దులు ,దివ్యంగుల పింఛన్లు 4, 6 వేలకు పెంచడం జరిగిందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి ప్రజల ఆస్తులకు ప్రభుత్వం రక్షణ కల్పించిందని తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకుల కోసం 16,437 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మెగా డీఎస్సీని ప్రకటించినట్లు వివరించారు. ఇంటింటా తిరిగి కరపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, టీడీపి నాయకులు నరసింహ, నారాయణ, ఐవి నారాయణ, బీసీ సెల్ అధ్యక్షులు తిరుపాలు, వాజిదా, దొరసానమ్మ, సచివాలయం సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# 24న సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రదర్శన




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈనెల 24వ తేదీన ఒంగోలులో సాంస్కృతిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు శనివారం ఎన్టీఆర్ కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అఖిల ప్రజా కళాకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోను దుర్గా తెలియజేశారు. కరపత్రాలను ఆవిష్కరించారు. సామాజిక చైతన్యం కళాకారుల సంక్షేమం అన్న ఆశయంతో రాష్ట్రంలోని కళాకారులందరిని ఒక తాటి మీదకు తెచ్చే లక్ష్యంతో స్పష్టమైన విధివిధానాలు రూపొందించుకొని అఖిల ప్రజా కళాకారుల సంక్షేమ సంఘం ఏర్పాటు చేయడం అయ్యిందన్నారు. ఒకవైపు కళాకారులు అనేక సమస్యలతో సతమవుతున్నప్పటికీ తమ సామాజిక బాధ్యతగా విజయవాడ వరద బాధితులకు తమ వంతు సహాయం చేయ తలపెట్టింది ఇందుకోసం అగ్రస్థాయి కళాకారులతో వివిధ కళారూపాల కదంబంతో సెప్టెంబర్ 24వ తేదీ మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఒంగోలు కర్నూలు రోడ్డు ఫ్లైఓవర్ నుంచి వివిధ కళారూపాలతో అంబేద్కర్ భవనం వరకు భారీ ర్యాలీ నిర్వహించ తలపెట్టారు. అనంతరం సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి పది గంటల వరకు అంబేద్కర్ భవన్లో వివిధ సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన బెనిఫిట్ షో ఉంటుంది. ఈ కార్యక్రమానికి రాష్ట్రస్థాయి కళాకారులు హాజరై కళా ప్రదర్శనగా ర్యాలీలో పాల్గొని, అంబేద్కర్ భవనంలో జరిగే వివిధ రకాల ప్రదర్శనలో తమ ప్రదర్శనలు ప్రదర్శించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని కళాకారులు కళాభిమానులు ప్రజలు విరివిగా పాల్గొని తిలకించి విజయవాడ వరద బాధితులకు తమ వంతు సహాయ సహకారాలు అందించవలసిందిగా కోరారు.

ఈ సమావేశంలో కళాకారులు అంగలకుర్తి ప్రసాద్, దేనువ్వ కొండ సుబ్బయ్య, వేల్చూరు అనంతలక్ష్మి, తాళ్లూరి శ్రీదేవి, యు లక్ష్మి తులసి, యు కోటేశ్వరరావు, ఎస్ కే బాబు, ఇర్మియ, డి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# ధన్యజీవి కామ్రేడ్ పివిఆర్ చౌదరి

## 40ఏళ్ళ జీవితం ప్రజా పోరాటాలకే అంకితం

## పివిఆర్ చౌదరి సంతాప సభలో పలువురు వక్తలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : కార్మిక సంఘం నాయకుడిగా, సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శిగా, కళాకారుడిగా, యువజన నేతగా, విద్యార్థి సంఘ నేతగా దాదాపు తన జీవితంలో 40 సంవత్సరాలు పేదల కోసం, కార్మిక వర్గం కోసం అంకితం చేసిన సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి, ఏఐటీయు సి జిల్లా ఉపాధ్యక్షుడు పివిఆర్ చౌదరి జీవితం ధన్యమైనదని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఇటీవల హఠాత్ మరణం పొందిన టీవీఆర్ చౌదరి సంతాప సభ ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో శనివారం సిపిఐ ఒంగోలు నగర సమితి, ఏఐటీయూసీ జిల్లా సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సభకు సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పుటూరు ప్రకాశరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముందుగా పివిఆర్ చౌదరి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, సిపిఐ రాష్ట్ర నాయకులు నల్లూరి వెంకటేశ్వర్లు (అన్న) మాట్లాడుతూ తన జీవించిన చివరి రోజు వరకు నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడి పనిచేసిన వ్యక్తి పి వి ఆర్ చౌదరి అన్నారు. చౌదరి సిపిఐ నాయకుడిగా కాకుండా తన కుటుంబ సభ్యుడిగా పెరిగారన్నారు. చౌదరి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు రాధాకృష్ణమూర్తి, డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, ఎంసి వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, ఎన్టీఆర్ కళాపరిష అధ్యక్షుడు ఈదర హరిబాబు, సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి స్వామి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి చిట్టి పాటి వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా నాయకులు జీవి కొండారెడ్డి, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే. వీరారెడ్డి, సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు, ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు సావళి సుధాకర్‌రావు, హమాలి ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు కందుకూరి సుభాన్ నాయుడు, టిడిపి నాయకుడు వైవి సుబ్బారావు, కామేపల్లి శ్రీనివాసరావు, టి. అరుణ, ఏఐటియుసి నగర అధ్యక్షులు కే. అంజయ్య, సిఐటియు జిల్లా నాయకులు చీకటి శ్రీనివాసరావు, హమాలీ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి అంజిబాబు, ఏఐటిసి నాయకులు శ్రీరామ్ శ్రీనివాసులు, భూదూరి హరికృష్ణ, విశాలాంధ్ర జిల్లా బ్యూరో ఏ సురేష్, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కనకయ్య తదితరులు పివిఆర్ చౌదరి మృతికి నివాళులర్పించి మాట్లాడారు.

# వరద బాధితులకు దుప్పట్ల పంపిణీ చలువాది బదరి నారాయణ సొంత నిధులతో



పొదిలి, మేజర్‌న్యూస్: విజయవాడ నగరంలోని వరద బాధితుల సహాయార్థం ఒంగోలు గెలాక్సీ గ్రానైట్ అధినేత చలువాది బదరీ నారాయణ తన సొంత నిధులతో 2 లక్షల 75 వేల రూపాయల విలువచేసే నాణ్యమైన దుప్పట్లను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ ఆధ్వర్యంలో శుక్రవారం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. కండ్రికలోని పలు కాలనీలలో,అరిపిలాల గ్రామంలో, ఎస్సీ కాలనీల తో పాటు పలు ప్రాంతంలోని వరద బాధితులకు దుప్పట్లను పంపిణీ చేసి దాతృత్వాన్ని చాటుకున్నారు . ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన సహాయ సహకారాలను ఎన్నడు మరువలేమని వరద బాధితులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చలువాది పార్థసారథి, ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘ మాజీ ప్రధాన కార్యదర్శి కూరపాటి సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి శోభారాణి, జనసేన ఉపాధ్యక్షులు రాధా, ఇన్నమూరి నారాయణ, పైడిమర్రి సతీష్ మరియు ఎన్డీఏ కూటమి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ వరద బాధితులకు ఆర్థిక సాయం



అద్దంకి, మేజర్‌న్యూస్: విజయవాడ వరద బాధితులకు మండలంలోని నాగులపాడుకు చెందిన మంగమూరి శేషగిరిరావు ఆర్థిక సహాయాన్ని అందించారు. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను కలిసి సీఎం రిలీఫ్ ఫండ్‌కు యం.దీపిక 10,000, యం.శేషగిరిరావు 10,000 విరాళాలు అందజేశారు. ఈ సందర్భంగా బాధితులను ఆదుకునేందుకు గతంలో లేని విధంగా స్వచ్ఛందంగా ముందుకు వస్తున్న దాతలకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా జె పంగులూరు మండలం చందలూరు గ్రామానికి చెందిన పెంట్యాల రాంబాబు అన్న క్యాంటీన్ నిర్వహణకు 5,000చెక్కును అందించారు. పేదల ఆకలి తీర్చే కార్యక్రమానికి 5వేల రూపాయలు విరాళం అందించి గొప్ప కార్యక్రమంలో భాగస్వామ్యం కావటం అభినందనీయమని మంత్రి పేర్కొన్నారు.

# రోటరీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ శాంతి దినోత్సవం




అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగర కొండ అద్దంకి ఆధ్వర్యంలో స్థానిక రోటరీ కార్యాలయంలో అంతర్జాతీయ శాంతి దినోత్సవం ఘనంగా జరిపారు.రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య అధ్యక్షత వహించిన ఈ సభలో వక్తలు మాట్లాడుతూ ఐక్య రాజ్యసమితిలోని సభ్యదేశాలన్నీ సెప్టెంబర్ 21న అంతర్జాతీయ శాంతిదినోత్సవం జరుపుకుంటాయని పేర్కొన్నారు. ప్రపంచంలో దేశాలమధ్య శాంతి ఎంతో అవసరమని, దురదృష్టవశాత్తు ప్రపంచమంతా యుద్ధమేఘాలు కమ్ము కున్నాయని యుద్ధం వలన ఎవరికీ ప్రశాంతత ఉండదని కావున మనమంతా శాంతి కోసం పాటుపడాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సెక్రెటరీ చుండూరి మురళీ సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, అసిస్టెంట్ గవర్నర్ షేక్ మొహమ్మద్ రఫీ, సందిరెడ్డి శ్రీనివాసరావు, కాకర్ల వెంకటేశ్వర్లు, పసుపులేటి ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులు అధిక ధరలకు అమ్మితే చర్యలు తప్పవు

అద్దంకి, మేజర్‌న్యూస్: ఎరువులు అధిక ధరలకు అమ్మితే చర్యలు తప్పవని సహాయ వ్యవసాయ సంచాలకులు కె.ధనరాజ్ అన్నారు. మండలం లోని ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణతో కలిసి శనివారం ఆయన తనిఖీలు నిర్వహించారు. ఎరువులు అధిక ధరలకు అమ్మితే లైసెన్సు లు రద్దు చేసి కేసులు నమోదు చేస్తామని సహాయ వ్యవసాయ సంచాలకులు కె.ధనరాజ్ అన్నారు. డి.ఏ.పీ. 50కేజీలు 1350 రూపాయలు, యూరియా 267 రూపాయలుగా ఉన్నదని అంతకు మించి అమ్మితే మండల వ్యవసాయాధికారి కార్యాలయం, సహాయ వ్యవసాయ సంచాలకులు వారి కార్యాలయం నందు పిర్యాదు చేయాలని సూచించారు. రైతు సేవా కేంద్రాలలో యూరియా, డి.ఏ. పీ, 20-20-0-13 ఎరువులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు ధనరాజ్ తెలిపారు.



# తిరుమల పవిత్రతను నాశనం చేసిన గత ప్రభుత్వంపై సిబిఐ విచారణ జరిపించాలి: పొన్నలూరి



అద్దంకి మేజర్‌న్యూస్: తిరుమల వెంకటేశుని లడ్డుల వ్యవహారంలో జగన్ ప్రభుత్వం చేసిన తప్పిదానికి సిబిఐ విచారణ జరపాలని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కరణాలు-నియోగి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పొన్నలూరి కిరణ్ కుమార్ శర్మ డిమాండ్ చేశారు. లడ్డులలో చేపనూనె, జంతు కళేబరం నూనె లతో అపవిత్రమైన పనులు చేసి స్వామి వారి కైంకర్యాలకు ఉపయోగించటం ,ఆ లడ్డులను కోట్లమంది భక్తులు మహాప్రసాదంగా స్వీకరించడం జరిగిందని హిందూ ధర్మం ను నాశనం చేసిన అప్పటి టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి, ఈఓ ధర్మారెడ్డి లను వెంటనే అరెస్ట్ చేయాలని కిరణ్ కుమార్ శర్మ కోరారు. హిందూ ధర్మం ను గత ఐదు సంవత్సరాలుగా నాశనం చేసిన జగన్ పై సిబిఐ విచారణ జరిపాలని కోరారు.

# ప్రజలకు అండగా కూటమి ప్రభుత్వం



అద్దంకి, మేజర్‌న్యూస్:రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తయిన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం పట్టణంలోని ఐదవ వార్డు పరిధిలో గల రాజీవ్ నగర్ నందు శనివారం జరిగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలమేరకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సూచనల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు సచివాలయ సిబ్బంది కాలనీలోని ప్రతి ఇంటికి తిరిగి వందరోజుల పాలన గురించి ప్రజలకు వివరించడం జరిగింది. వంద రోజులలో అమలుపరిచిన పథకాలు చేసిన అభివృద్ధి రానున్న రోజుల్లో జరగబోయే కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛ సాగర్ సురక్షిత సాగర్ నిర్వహించిన బిఇసి విద్యార్థులు




బాపట్ల, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ తీర ప్రాంత పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా సూర్యలంక బీచ్ లో స్వచ్ఛత హీ సేవ, స్వచ్ఛ సాగర్ సురక్షిత సాగర్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్స్, ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ (ఇన్ కాయిస్ )సంస్థల ఆధ్వర్యంలో సముద్ర తీర పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల డీన్ స్టూడెంట్ అఫైర్స్ , ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ప్రా. డి నిరంజన్ బాబు మాట్లాడుతూ తీరంలో వ్యర్థాలు పేరుకు పోయి సాగర గర్భంలో కి ప్లాస్టిక్ ఇతర వ్యర్థాలు భారీగా చేరి మత్స్య సంపద తగ్గిపోతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా ఇన్ కాయిస్ సంస్థ ప్రాజెక్ట సైంటిస్ట్ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ తీవ్ర జల కాలుష్యం వల్ల సముద్రంలో జీవన వైవిధ్యం దెబ్బతిని అరుదైన జీవరాసులు అంతరించి పోతున్నాయని తెలిపారు. సూక్ష్మమైన ప్లాస్టిక్ వ్యర్థాలను చేపలు తినటం వలన ఆ చేపలను ప్రజానీకం ఉపయోగించటం వలన ప్రాణాంతకరమైన క్యాన్సర్ వంటి వ్యాధుల భారీన పడవచ్చునని తెలిపారు .కావున తీరాన్ని స్వచ్ఛంగా ఉంచి కాలుష్యాన్ని నివారించడం ద్వారా సాగరంలో జీవ వైవిధ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు బీచ్ లో శ్రమదానంతో వ్యర్థాలను తొలగించారు. శ్రమదానంలో పాల్గొన విద్యార్థులకు ఇన్ కాయిస్ సంస్థ ద్వారా ప్రశంసా పత్రాలను అందజేసినారు.ఈ కార్యక్రమమునకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, అధ్యాపకులు షేక్ ఇస్మాయిల్ ఖాన్, మెరైన్ పోలీసులు, ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటుపుస్తకాలు పంపిణీ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురంలోని ఎస్టీ ప్రాధమిక పాఠశాలలో చదువుతున్న 65మంది విద్యార్థులకు పట్టణానికి చెందిన షేక్ నాయబ్ రసూల్ సుమారు ఆరువేల రూపాయల విలువగల నోటుపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు ఉపాధ్యాయులు, పియంసి, పలువురు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ విద్యాభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని అదేవిధంగా ఆర్థికంగా స్థిరపడిన ప్రతిఒక్కరు పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల సంక్షేమానికి సమజాసేవలకు కృషిచేయాలని తెలిపి నోటుపుస్తకాలు అందించిన దాత నాయబ్ రసూల్‌కు పాఠశాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌యం, ఉపాధ్యాయులు తోట శ్రీను, పి.మాలకొండయ్య, జి.రామకృష్ణ, సీఆర్పీ సతీష్, పియంసి చైర్మన్ బి.సాయిలక్ష్మి, రవి, దేవర, సత్యం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 'మూసికి సాగర్ నీరు సాధన కోసం' కరపత్రం ఆవిష్కరణ



టంగుటూరు, మేజర్‌న్యూస్: ఈనెల 25న మూసికి సాగర్ నీరు సాధన కోసం జరిగే సదస్సులో జయప్రదం చేయాలని సిపిఎం నాయకులు శనివారం టంగుటూరులో కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ రైతులు దుక్కులు దున్ని వర్షాలు కోసం ఎదురుచూస్తున్నారని, రాష్ట్రంలో పలుచోట్ల వర్షాలు వరదలు పారుతున్న ప్రకాశం జిల్లాలో వర్షాలు లేకపోవడం వలన రైతులు వ్యవసాయానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అందువలన సాగర్ నీరు ముసికి తరలించి రైతులు పంటలు వేసుకునుటకు ప్రభుత్వము తగిన ఏర్పాట్లు చేయాలని ఆంజనేయులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వేజండ్ల సింగయ్య, రైతు కూలీ సంఘాల జిల్లా నాయకులు పరిటాల కోటేశ్వరరావు, నత్తల నాగరాజు, సిపిఎం మండల కన్వీనర్ వి మోజెస్, ప్రజా సంఘాల నాయకులు బి సతీష్, టీ, ప్రభాకర్, టి రాము తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల తనిఖీ



బల్లికురవ, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని మనగ్రోమోర్, నాగలక్ష్మి ఫర్టిలైజర్స్ ఎరువుల దుకాణాలను శనివారం వ్యవసాయాధికారి కుమారి ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు అవసరమైన యూరియాతోపాటు అన్ని రకాల ఎరువులను అందుబాటులో ఉంచుతున్నామన్నారు. ప్రైవేటు డీలర్ల వద్ద కూడా యూరియా రైతులకు అందుబాటులో ఉండేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రైవేటు డీలర్లు యూరియా కృత్రిమ కొరత సృష్టించినా, ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతే కాకుండా అధిక రేట్లకు ఎరువులు అమ్మే డీలర్ల లైసెన్స్ రద్దు చేస్తామని మార్టూరు ఏడిఏ శ్రీనివాసరావు తెలిపారని అన్నారు. రైతులు ఎరువులు కొన్నపుడు తప్పకుండా బిల్లులు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గురజాడ అప్పారావు జయంతి వేడుకలు



మార్టూరు, మేజర్‌న్యూస్: శ్రీ గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా ఇసుక దర్శి గ్రామంలోని హైస్కూల్ నందు అప్పారావు జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంతర్జాతీయ శాంతి దినోత్సవం గురించి ప్రత్యేకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శైలజా లక్ష్మి,రోటరీ మాజీ అధ్యక్షులు రావి అంకమ్మ చౌదరి, తాళ్లూరి సాంబశివ రావు, మాదాల రాజేంద్రబాబు మాట్లాడుతూ ఒక గొప్ప నాటక రచయిత, సంఘసంస్కర్త గురజాడ అప్పారావు జయంతి ఉత్సవాలను విద్యార్థినీ విద్యార్థుల మధ్య జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నా మని అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ సెక్రటరీ మాదాల సాంబశివరావు, కొర్రపాటి ఖాజారావు, షేక్ ఖాజా హుస్సేన్, చెరుకూరి నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు విద్యా కమిటీ చైర్మన్, ఉపాధ్యాయని ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యా ర్థులు పాల్గొ న్నారు. తదుపరి విద్యార్థిని విద్యార్థులకు స్వీట్స్ పంచి పెట్టారు.

# మంచి ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఇవ్వండి



మార్టూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల్లో చేపట్టిన సంక్షేమ పథకాలు అమలుకు ప్రజలు మద్దతు ఇవ్వాలని కొలలపూడి సర్పంచ్ ఎం.సతీష్ కుమార్ అన్నారు. శనివారం సచివాలయంలో జరిగిన గ్రామ సభసెక్రటరీ లక్ష్మీ అధ్యక్షత వహించారు. నిరుద్యోగులకు మెగా డియస్సి ద్వారా 16,437 ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. 823 పెన్షన్లు ఇస్తున్నామని, 40 లక్షలతో సిమెంట్ రోడ్లు, సైడ్ కాల్వలు చేపడుతున్నట్లు, పొలాలకు 9 రోడ్లు వేయుస్తున్నట్లు సర్పంచ్ సతీష్ కుమార్ తెలిపారు. పింఛను ఒకేసారి 1000 పెంచారని, ఉద్యోగులకు ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నట్లు, అన్న క్యాంటీన్ ద్వారా 5 రూపాయలకు ఆకలి తెరుస్తున్నట్లు సెక్రటరీ లక్ష్మీ తెలిపారు. సంక్షేమ పథకాలను అంజనీ దేవి వివరించారు. దేవాదాయశాఖలో అభివృద్ధి పనులను అధికారి వెంకటేశ్వర్లు వివరించారు.అనంతరం ప్రభుత్వ స్టిక్కర్‌ను ఇంటి ఇంటికి అతికించి, సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడి సిబ్బంది, ఆశ సిబ్బంది, పశుపోషక సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సెయింట్ ఆన్స్‌లో 'స్వచ్ఛత హి సేవ'



వేటపాలెం, మేజర్‌న్యూస్: స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ ఎన్ఎస్ఎస్ విభాగం వారి ఆధ్వర్యంలో స్వచ్ఛత హై సేవ అను కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆ కళాశాల సెక్రటరీ వర్మ రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాల జాతీయ సేవా విభాగం ఎన్ఎస్ఎస్ వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కే.జగదీష్ బాబు మాట్లాడుతూ అధిక ప్లాస్టిక్ వ్యర్థాలతో పర్యావరణ కాలుష్యం జరుగుతుందని, వీలైనంతవరకు ప్రతి ఒక్క వ్యక్తి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని తెలిపారు. విద్యార్థులు కళాశాల ప్రాంగణంలో వ్యర్ధంగా పడి ఉన్న సింగిల్ యూస్ ప్లాస్టిక్ వ్యర్థాలు సుమారు 85 కేజీలను సేకరించి వాటిని రీసైక్లింగ్ పంపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ డి.జ్యోతి స్వరూప్, వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అమ్మ ఆశ్రమం వృద్ధులకు అన్నదానం



మార్టూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కొండాయపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రస్తుతం మార్టూరులో నివసిస్తున్న పావులూరి సత్యనారాయణ పెద్దకర్మ సందర్భం గా వారి కుమారుడు పావులూరి వేణు స్థానిక అమ్మ ఆశ్రమ ంలోని వృద్ధులకు అన్నదానం జరిపించారు. వారికి ఆశ్రమం అధ్యక్షులు గుంటుపల్లి చందు ధన్యవాదాలు తెలియజేశారు.

## పంచాయతీల్లో 'ఇది మంచి ప్రభుత్వం'



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలం వెలిగండ్ల గ్రామంలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా వెలిగండ్లలో 100 రోజుల ఎన్డీఏ కుటమి పరిపాలనా గురించి గ్రామంలో ప్రతి ఇంటి దగ్గరకు వెళ్లి పాంప్లెట్లు ప్రతి ఇంటికి అంటిస్తూ ప్రతి ఒక్కరికి పాంప్లెట్లు అందిస్తూ కూటమి పరిపాలన గురించి ఎంపీడీవో సిహెచ్ రామచంద్రరావు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, సల్మాన్ రాజ్, సుబ్బారావు, సుబ్బారావు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా విక్రయిస్తున్న 135 మద్యం బాటిళ్ళు




నగరం, మేజర్‌న్యూస్: కూల్ డ్రింక్ షాపులో అక్రమంగా విక్ర యిస్తున్న 135 క్వార్టర్ బాటిళ్ళు స్వాధీనం చేసికొన్నట్లు ఎస్ఐ భార్గవ్ తెలిపారు. శనివారం మండల కేంద్రమైన నగరం మెయిన్ సెంటర్లోని చింతల లక్ష్మయ్య కూల్ డ్రింక్ షాపులో అక్రమంగా విక్రయిస్తున్న 100 క్వార్టర్ బాటిళ్ళ మద్యాన్ని గుర్తించి సీజ్ చేసినట్లు చెప్పారు. అలాగే మండల పరిధిలోని ఈదుపల్లిలో చింతల వెంకట రామయ్య కూల్ డ్రింక్ షాపులో 25 క్వార్టర్ బాటిళ్ళను, సాయినగర్‌కు చెందిన నర్రా రామకృష్ణ వద్ద 10 క్వార్టర్ బాటిళ్ళను సీజ్‌చేసినట్లు ఎస్ఐ భార్గవ్ తెలిపారు. వీరందరిపై కేసు నమోదు చేశామని, మండల పరిధిలో ఎక్కడైనా అక్రమంగా మద్యం విక్రయిస్తున్నా, బెల్టుషాపులు నిర్వహిస్తున్నా వారందరిపై కఠిన చర్యలు గైకొంటామని ఎస్ఐ భార్గవ్ హెచ్చరించారు.

# ఎరువులు దుకాణాలు ఆకస్మిక తనిఖీ



మార్టూరు, మేజర్‌న్యూస్: మండలంలోనే ఎరువుల దుకాణంలో మార్టూరు సహాయ వ్యవసాయ సంచాలకులు కె.వి.శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్ తనిఖీ చేశారు. ఎరువుల స్టాక్ నిలువలు, ఓఫరలు, ఇన్వాయిస్లు బిల్లు పుస్తకాలు తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎవరైన క్రుత్రీమ కొరత సృష్టించి ఎక్కువ ధరలకు అమ్మినట్లైతే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎలాంటి అవకతవకలకు పాల్పడితే క్రిమినల్ చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అన్ని రైతు సేవా కేంద్రంలో రైతులకు ఎరువులను అంధుబాటులో ఉంచుతామని తెలిపారు. ఎవరైన దుకాణ యజమానులు ఎరువులు అధిక ధరలకు అమ్మితే రైతులు తమకు ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.





# ఇంటింటికి 'ఇది మంచి ప్రభుత్వం' ప్రచారం

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరపాలక సంస్థ పరిధిలోని చెరువుకొమ్ముపాలెం పరిధిలో జరుగుతున్నా 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్, నగర పాలక సంస్థ మేయర్‌తో కలిసి పాల్గొన్నారు. మొదటగా కమీషనర్ చెరువుకొమ్ముపాలెం సచివాలయ పరిధిలో మేయర్ అధ్యక్షతన జరుగుతున్నా 'ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ, "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తమ 100 రోజుల పాలనలో ప్రజలకు చేసిన పనులను సచివాలయ సిబ్బంది ద్వారా వారి పరిధిలో గలా ప్రతి ఇంటికి వెళ్లివారికీ ప్రభుత్వం అందించిన పమ్ప్లేట్లను అందించి ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజలకు వివరించిన తరువాత వారి ఇంటికి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కెర్‌ని అతికించాలి అని చెప్పారు. ఆ తరువాత మేయర్, డివిజన్ నాయకులూ, సచివాలయ సిబ్బందితో కలిసి ప్రజలను వారి ఇంటి వద్దకు వెళ్లి వారికీ రాష్ట్ర ప్రభుత్వం 100 రోజులలో చేసిన మంచి పనులను వివరించి స్టికెర్స్ ని అతికించారు. ఈ సందర్భంగా గోపాల్ నగర్ ఒకటి, రెండు సచివాలయ పరిధిలో ప్రజలు తమ ప్రాంతాలలో ఉన్న కాలువలను చాలా రోజులుగా శుభ్రపరచటం లేదని కమిషనర్‌కి దృష్టికి తీసుకొని రాగా దీనికి స్పందించిన కమిషనర్ డివిజన్లో కాలువలను శుభ్రపరచకుండా అపరిశుభ్రంగా ఉంచినందుకు సంబంధిత సచివాలయ శానిటేషన్ సెక్రటరీలకు నోటీసులు ఇచ్చారు. డివిజన్ శానిటేషన్ మేస్త్రీని ఇంకొకసారి ఇలాంటి ఫిర్యాదు అందిన యెడల విధుల నుంచి తొలగించగలమని హెచ్చరించారు. డివిజన్లోని కాలువలను పూర్తిగా శుభ్రపరిచే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అని నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్‌కి, శానిటేషన్ సూపర్వైజర్‌కి ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ డాక్టర్ కే.వెంకటేశ్వరరావు, ఒంగోలు నగరపాలక సంస్థ మేయర్ గంగాడ సుజాత, తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు కటారి నాగేశ్వరరావు, 18వ, 5 డివిజన్ డివిజన్ టిడిపి అధ్యక్షులు పెండ్యాల రోశయ్య, ఆవుల శ్రీనివాస్, ఆయా డివిజన్లో ఇతర నాయకులు, నగరపాలక సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా బిఎన్ జన్మదిన వేడుకలు

మద్దిపాడు, మేజర్‌న్యూస్: పార్టీలకు అతీతంగా సియం రిలీఫ్ ఫండ్ పేదవారికి మంజూరు చేయించి అందించిన వ్యక్తి మన సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు దళితుల ఆత్మబంధువు బిఎన్ విజయ్ కుమార్ అని మద్దిపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు అన్నారు. శనివారం సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్. విజయకుమార్ జన్మదిన సందర్భంగా మండల తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలను జయంత్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా గెలుపు, ఓటములతో సంబంధం లేకుండా నియోజక వర్గంలో అంటిపెట్టుకొని ప్రజల అభిమానాన్ని గెలిచిన వ్యక్తి బి. ఎన్.విజయ్ కుమార్ అని అన్నారు. ఎస్సీ కాలనీలను ఎస్సీ, ఎస్టీ ఉపప్రణాళిక నిధులతో అభివృద్ధి చేసి దళిత సోదరులకు ఆత్మీయుడయ్యాడని మద్దిపాడు మాజీ సర్పంచ్, మద్దిపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉప్పుగుండూరు నాగేశ్వరావు అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్లంపల్లి ఎం.పీ. టీ.సి అద్దేపల్లి భవాని, వెల్లంపల్లి,నాగన్నపాలెం సర్పంచులు చిట్టిబోయిన అనిల్, కుమార్ యాదవ్,కాకర్ల విజయ్, సీతారాంపురం గ్రామ తెలుగు దేశంపార్టీ నాయకులు మండవ గోపీచంద్, తెలుగుదేశం పార్టీ మండల



ప్రధాన కార్యదర్శి ముత్తనపల్లి రామలింగయ్య, మాజీ ఏ.ఎం.సి డైరెక్టర్ ఏడుకొండలు,కోట రమేష్,మండల ఎస్సీ,బీసీ సెల్ అధ్యక్షులు ప్రభాకర్, అనిల్ మద్దిపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు కడియాల రఘుబాబు, దాసరి అక్కయ్య, డేవిడ్, నాగరాజు, నరసింహారావు, జోసఫ్ మండల తెలుగుదేశం పార్టీ అన్ని గ్రామాల కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేకును కట్ చేసి స్వీట్స్ పంచుకున్నారు.

## థియేటర్ ప్రారంభానికి సహకరించండి

మద్దిపాడు,మేజర్‌న్యూస్: మండలంలోని వెల్లంపల్లి గ్రామ పంచాయతీలో కొత్తగా నిర్మించిన జి.ఎం.ఆర్ సినిమా హాల్ ప్రారంభోత్సవానికి సహకరించాలని శనివారం థియేటర్ యజమాన్యం ఈ.వో.పీ.ఆర్డి కొండపి రఘుబాబును ఆయన కార్యాలయంలో కలిసి విజ్ఞప్తి చేశారు. ఈనెల 27వ తేదీన దేవర సినిమా రిలీజ్ అవుతుందని, దేవర సినిమా వెల్లంపల్లిలో ప్రదర్శన జరిగే విధంగా చేయాలని కోరారు. తమకు వివిధ శాఖల ద్వారా అనుమతులు ఇచ్చినందున సినిమా ప్రదర్శనకు ఎటువంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కొండపి రఘుబాబు దీనికి సమానంగా సినిమా హాల్ నిర్మాణానికి ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వారి అనుమతులు తప్పనిసరి అని అన్నారు. చట్టపరంగా వారి నుంచి అనుమతులు పొందిన తరువాత సినిమా హాలు ప్రారంభించి ప్రదర్శన చేయాలన్నారు. లేనియెడల చట్ట ప్రకారం చర్యలు తప్పు అని వారికి తెలిపారు.



## గురజాడ స్ఫూర్తితో సనాతన మూఢ భావాలకు వ్యతిరేకంగా పోరాడదాం

### ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : గురజాడ స్ఫూర్తితో సనాతన సాంప్రదాయాలు దురాచారాలకు వ్యతి రేకంగా పోరాడదాం అని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి అన్నారు. సంఘసంస్కర్త,




మహాకవి గురజాడ అప్పారావు 162వ జయంతి సందర్భంగా ఐద్వా ఆధ్వర్యంలో ఒంగోలు చైతన్య నగర్‌లో జరిగింది. ముందుగా ఆయన చిత్రపటానికి ఐద్వా సీనియర్ నాయకురాలు బి.పెద్ద గోవిందమ్మ పూలమాల వేసినివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కంకణాల రమాదేవి మాట్లాడుతూ తెలుగు భాషను ప్రజా భాషగా మార్చిన ప్రజా కవి గురజాడ అన్నారు. ఆనాడు సమాజంలో ఉన్న సనాతన సాంప్రదాయాలను, వరకట్న దురాచారాన్ని, సతీ సహగమనం లాంటి సమస్యలను తన రచనల ద్వారా నాటక రూపంలో ప్రజలను చైతన్య పరిచారని అన్నారు. ఈ కార్యక్రమానికి ఐద్వా నాయకులు ఎస్. ఇంద్రజ్యోతి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు కె.రాజేశ్వరి, డి.మధురవాణి,ఎస్. అనిత ,పి. శైలజ ,డి. తిరుపతమ్మ, ఎం. నాగమణి, ఏ. సుబ్బులు, వై. అనిత కుమారి, టి. శిరీష, తదితరులు పాల్గొన్నారు.

## వావిలేటిపాడులో 'ఇది మంచి ప్రభుత్వం' ప్రారంభం



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ప్రభుత్వం వచ్చి వందరోజుల పరిపాలనలో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినట్టు వావిలేటిపాడు గ్రామ స్పెషల్ అధికారి బి.నాగేంద్ర ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటిని తిరిగి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు వందరోజుల పరిపాలనలో ప్రజలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించినట్టు ఆయన తెలిపారు. దానికి సంబంధించిన పాంప్లయర్స్‌లను అందజేశారు. అయితే ఈ ప్రభుత్వం పేదల ప్రభుత్వం పేద ప్రజల కోసం చేయాలని ఉద్దేశంతో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం చేపట్టినట్టు మరోసారి గుర్తు చేశారు. అయితే మండలంలో అన్ని గ్రామ పంచాయతీ పరిధిలో ఈ కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్, పంచాయతీ కార్యదర్శి బ్రహ్మయ్య పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి రెండు లక్షల చెక్కు అందజేత



చీమకుర్తి, మేజర్‌న్యూస్: విజయవాడ వరద బాధితుల సహాయార్థం సుదర్శన గ్రానైట్స్ అధినేతలు నూనె వెంకటసుబ్రహ్మణ్యం, నూనె వీరాంజనేయులు, నూనె హేమ సుందర్ రావ్, నూనె వంశీకృష్ణ, నూనె అనుదీప్, కొంకిమళ్ళ చంద్రమౌళిలు రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుని కలిసి రూ.2లక్షల చెక్కును అందజేశారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సుద ర్శన గ్రానైట్స్ అధినేతలను అభినందించారు. నూనె వెంకట సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వరద బాధితులకు సహాయం అందించడం ఎంతో పవిత్ర కార్యక్రమం అని ఆయన పేర్కొన్నారు. అనంతరం రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి పి.నారాయణను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## తిరుమల పవిత్రను కాపాడండి: యోగయ్య యాదవ్

### లడ్డును కల్తీ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### చర్చి సెంటర్‌లో బిజేపి శ్రేణులు నిరసన



ఒంగోలు, మేజర్‌న్యూస్: తిరుమల లడ్డును కల్తీ చేసిన దోషులను కఠినంగా శిక్షించి, తిరుమల దేవస్థానం పవిత్రను కాపాడాలని బిజేపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్ కోరారు. శనివారం ఒంగోలు చర్చీ సెంటర్ దగ్గర నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా యోగయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రపంచ దేశాల ఆరాధ్య దైవంగా కొలిచే కలియుగ దైవం తిరుమలలో కొలువు తీరిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ప్రసాదం ముఖ్యముగా లడ్డూ తయారీలో గొడ్డు క్రొవ్వు, పంది కొవ్వు, చాప ఆయిల్‌లను వాడి కోట్లాది మంది హిందువుల మనోభావాలను గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం దెబ్బ తీసిందన్నారు. సహజంగా స్వచ్ఛమైన ఆవు నెయ్యి కీలో 1000 రూపాయలుకు మార్కెట్‌లో దొరుకుతుంది, కానీ కమిషన్‌లకు కక్కుర్తి పడిన ఆ నాటి టీటీడీ బోర్డు చైర్మన్‌లు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై కిలో 320 రూపాయలకి సప్లై చేస్తానన్న కాంట్రాక్టర్‌లకు కట్ట బెట్టారన్నారు. టీటీడీ బోర్డులో జరుగుతున్న అవినీతి బయటకు రావాలంటే కేంద్ర ప్రభుత్వం చొరవ చూపి సీబీఐ ఎంక్వయిరీ తక్షణమే వేసి దోషులను శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఒంగోలు అసెంబ్లీ కో కన్వీనర్ సీతారామయ్య, జిల్లా అధికార ప్రతినిధి బొద్దులూరి ఆంజనేయులు, కటారి సుధాకర్ యాదవ్, గుబ్బం రంగనాథ్, గుబ్బం సత్యనారాయణ, గుబ్బం శ్రీనివాసరావు, కావూరి వాసు, విజయ్ మోడీ, వీర బ్రహ్మ చారీ, వీర భద్రా చారీ, మధు యాదవ్, కిలారు రవి యాదవ్, ఆంజనేయులు, ఉమ్మిడిసెట్టు నాగేశ్వరరావు, తిరుమల, ఈమని బలరాం, సోమా సుబ్బారావు, వెంకటేశ్వర్లు, గడ్డం శ్రీనివాసరావు, పబ్బిశెట్టి శ్రీనివాసరావు, పెరుమాళ్ళు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.